
సాక్షి 24|7
పశ్చిమగోదావరి
సోమవారం 28-8-2017



గూడు కట్టిన దుఃఖం

- » ఆగిన 'ఇందిరమ్మ' ఇళ్లు
- » ఏళ్లుగా పూర్తికాని వైనం
- » పట్టించుకోని సర్కారు
- » లబ్ధిదారుల ఆవేదన
- » ఇప్పుడు సాయం ప్రకటన
- » అదీ అంతంత మాత్రమే
- » ఏమూలలకూ చాలవని పేదల పెదవి విరుపు

- ఏలూరు మెట్రో

2లో


ఏలూరులో అసంపూర్తిగా నిలిచిపోయిన ఇందిరమ్మ గృహాలు


..3లో

కట్టలు తెగిన ఆగ్రహం


..10లో

మెట్టనింట జలకళ

ఇసుక మాఫియా

అక్రమార్జన ఏటా రూ.80 కోట్లపైనే

- అధికార పార్టీ పెద్దల దందా
- ర్యాంపులు మూసివేసినా పడవల్లో డ్రెడ్జింగ్
- గోదారి పెరిగితే.. ఇసుక రేటూ పైపైకి


నరసాపురంలో పడవల్లో తెచ్చిన ఇసుకను రీచ్‌లో వేస్తున్న దృశ్యం

పోడూరు: ప్రభుత్వం దాదాపు రెండేళ్ల పాటు అమలు చేసిన ఉచిత ఇసుక విధానం ఇసుక మాఫియాకు, అధికార పార్టీ పెద్దలకు రూ.కోట్లు కుమ్మరించింది. 'ఉచిత ఇసుక' పేదలకు శాపంగాను, అధికార పార్టీ పెద్దలకు వరంగాను మారిందనడంలో ఎటువంటి

మిగతా 2వ పేజీలో ▶

దీక్షాదక్షులకు జై..నం

జైనులు పవిత్రంగా భావించే చాతుర్మాస్య దీక్షలు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా 43 రోజులు దీక్ష చేపట్టిన వారితో ఏలూరులోని మార్వాడీలు భారీ ఊరేగింపు చేపట్టారు. దీక్షాదక్షులను గుర్రాల బొమ్మలతో అలంకరించిన రథాలపై అధిష్టింపజేసి.. నృత్యాలు, కోలాటాల నడుమ పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు.


..16లో

కొనసాగుతున్న కార్మికుల దీక్ష



సుగర్ ఫ్యాక్టరీ వద్ద నిరాహార దీక్షలు చేస్తున్న కార్మికులు, ఉద్యోగులు

చాగల్లు : చాగల్లులో జైపూర్ సుగర్ ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికులు, ఉద్యోగులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 12వ రోజు ఆదివారం కూడా కొనసాగాయి. ఫ్యాక్టరీ యాజమాన్యం పదినెలలుగా తమకు వేతనాలు ఇవ్వడం లేదంటూ ఫ్యాక్టరీ మెయిన్ గేటు ముందు ఫ్యాక్టరీ ఉద్యోగ, కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులు రిలే దీక్షలు చేపట్టిన విషయం తెలిసిందే. దీక్షలో ఆదివారం కె.సత్యనారాయణ, కె.సతీష్‌కుమార్, కె.ఎన్.మురళి, ఎన్.ప్రసన్నరావు, ఎ.సత్యనారాయణ, జి.ఆంజినేయులు, కె.శేషారావు, ఎం.వేణుబాబు, పి.సూర్యనారాయణ కూర్చున్నారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ ఉద్యోగ, కార్మిక సంఘం అధ్యక్షుడు నీరుకొండ కృష్ణారావు మాట్లాడుతూ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులం ఇప్పుడు చాలా ఇబ్బందులు పడుతున్నామని, అప్పులు పాలయ్యామని, కార్మికులకు వేతనాలు వెంటనే విడుదల చేసేలా కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు తూమురోతు చిన్నారావు, తాళ్లూరి శ్రీనివాసరావు, మాదాల శ్రీనివాసరావు, బొడ్డు వీరవెంకట తాతారావు, కొడవటి గంగరాజు, ఖండవిల్లి వెంకటాచార్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం దీక్షా శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండీ రఫీయుల్లా బేగ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి సోమవారం చాగల్లు వస్తున్నారని చెప్పారు. ఈ సమస్యపై ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని పేర్కొన్నారు.

నెమ్మదించిన గోదావరి వరద



ధవళేశ్వరం ఆనకట్ట నుంచి గోదావరిలో మిగులు జలాలను సముద్రంలోకి విడిచిపెడుతున్న దృశ్యం

కొవ్వూరు : గోదావరిలో వరద నెమ్మదిస్తోంది. ధవళేశ్వరం ఆనకట్ట వద్ద ఆదివారం సాయంత్రం 6 గంటలకు 10.70 అడుగులకు చేరింది. ఉభయ గోదావరి జిల్లాల్లోని మూడు డెల్టాలకు 11,400 క్యూసెక్కులు నీరు విడిచిపెడుతున్నారు. తూర్పు డెల్టాకు 4,100, సెంట్రల్ డెల్టాకు 2,300, పశ్చిమడెల్టాకు 6 వేల క్యూసెక్కులు నీరు విడుదల చేస్తున్నారు. మిగిలిన 1,38,679 క్యూసెక్కుల వరదను సముద్రంలోకి వదులుతున్నారు.

గూడుకట్టిన దుఃఖం

ఇందిరమ్మ లబ్ధిదారుల గుండెల్లో ఎన్నో ఏళ్లుగా తీరని దుఃఖం గూడుకట్టుకుంది. అసంపూర్తిగా నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణం పూర్తిచేసే మార్గం లేక పేదలు విలవిల్లాడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రకటించిన సాయం పెంపు ఏమూలకూ చాలదని పెదవి విరుస్తున్నారు.

ఏలూరు (మెట్రో) :

జిల్లాలో 7,765 ఇందిరమ్మ గృహాలు అసంపూర్తిగా నిలిచిపోయాయి. ఎన్నోఏళ్లుగా ఇదే దుస్థితి నెలకొంది. వీటిలో 6,889 గృహాలు పునాది దశలోనే మొండి గోడలతో దర్శనమిస్తున్నాయి. ఫలితంగా లబ్ధిదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వైఎస్సార్ చొరవతో..

2006లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి ఇందిరమ్మ పథకం ప్రవేశపెట్టారు. ఈ పథకం కింద జిల్లాలో 2009 వరకూ 20,947 ఇళ్లు మంజూరు చేశారు. వీటి నిర్మాణం ప్రారంభించారు. 2009లో వైఎస్సార్ ఆకస్మిక మరణంతో ఈ పథకానికి నిధుల విడుదల ఆగిపోయింది. ఆ తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులు దీనిపై శ్రద్ధచూపలేదు. 2011–12 వరకూ అరకొరగా నిధులు వచ్చినా.. ఆ తర్వాత పూర్తిగా విడుదల ఆగిపోయింది. ఫలితంగా నిర్మాణం చేపట్టిన ఇళ్లలో 13,182 ఇళ్లు పూర్తి చేశారు. ఇంకా 7,765 ఇళ్లు అసంపూర్తిగా నిలిచిపోయాయి. వీటిలో 6,889 పునాది స్థాయిలోనే మిగిలిపోయాయి. 876 రూఫ్‌లెవెల్ స్థాయిలో ఉన్నాయి. ఇదిలా ఉంటే ఐఏవై, ఐజేవై పథకంలో చేపట్టిన 40 గృహాల నిర్మాణాలూ నిలిచిపోయాయి.

ఎట్టకేలకు విదిలింపు

ఇన్నాళ్లూ ఇందిరమ్మ గృహాల పూర్తిపై శ్రద్ధపెట్టని సర్కారు ఇప్పుడు హడావుడిగా ఆర్థిక సాయం ప్రకటించింది. నిలిచిపోయిన ఇళ్లకు ఇటీవల ఒక్కోదానికి రూ.25వేలు ఇస్తామని ప్రకటించింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఆగిపోయిన ఇళ్లన్నింటికీ పెంపును వర్తింపజేస్తున్నట్టు ఆదేశాల్లో పేర్కొంది. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు ఎన్ని ఇందిరమ్మ ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయి. వీటికి ఎంత కావాలని అనే దానిపై అంచనాలు సిద్ధంచేశారు. ఈ ఆదేశాలపై క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టారు.

అన్నిస్థాయిల్లో నిర్మాణాలకు వర్తింపు

సాయం మొత్తం అన్ని స్థాయిల్లో ఉన్న ఇళ్ల నిర్మాణాలకు వర్తించనుంది. పునాదుల స్థాయి నుంచి పైకప్పు స్థాయి వరకూ వర్తిస్తుంది. గతంలో లెంటల్, రూఫ్ లెవెల్ వరకే బిల్లులు చెల్లించిన పరిస్థితి ఉండేది. మంజూరు అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడంతో పునాదులు వేసినవని, ఆ తరువాత దశల్లో ఉన్న నిర్మాణాలకు ప్రభుత్వం నిధుల విడుదలకు నిరాకరించింది. ప్రస్తుత ఆదేశాలతో అందరికీ అవకాశాన్ని కల్పించనుంది. దీంతో జిల్లాలో అసంపూర్తిగా మధ్యలో మిగిలిపోయిన ప్రతి ఇంటికీ రూ.25వేల ఆర్థిక సాయం అందనుంది.

లబ్ధిదారుల పెదవి విరుపు

ఇందిరమ్మ పథకంలో యూనిట్ వ్యయం సరిపోక లబ్ధిదారులు నిర్మాణాలకు ముందుకు రాలేదు. దీంతో ఇళ్లు అసంపూర్తిగా నిలిచిపోయాయి. గ్రామీణ ప్రాంతంలో ఒక ఇంటి యూనిట్‌కు రు.70వేలు, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు రూ.1.05 లక్షలు ఇస్తామని ప్రకటించారు. అయితే ఇంటి నిర్మాణ సామగ్రి ధరలు పెరిగిపోవడంతో లబ్ధిదారులు నిర్మాణాలు పూర్తిచేయలేకపోయారు. అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం నిర్మాణాలకు రూ.25వేల ఆర్థిక సాయం ప్రకటించినా.. ప్రస్తుతం ఎన్టీఆర్ గృహ నిర్మాణాలకు అమలవుతున్న రూ.1.50లక్షల మొత్తాలకే లబ్ధిదారులు ముందుకు రాని స్థితిలో పెంచిన రూ.25వేలు ఏ మేరకు సరిపోతాయని వారు పెదవి విరుస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఇళ్ల నిర్మాణాల పూర్తికి లబ్ధిదారులు ముందుకు వస్తారా అనే ప్రశ్న అధికారులనూ వేధిస్తోంది. ప్రస్తుతం ఉన్న ఎన్టీఆర్ పథకానికి ఇస్తున్న మొత్తాన్ని వర్తింపజేస్తే కొంత పురోగతి వచ్చే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

అవగాహన కల్పిస్తున్నాం



ప్రభుత్వం ప్రకటించిన ఆర్థికం సాయంపై కసరత్తు చేస్తున్నాం. ఇళ్ల నిర్మాణం ఆపేసిన లబ్ధిదారులను గుర్తిస్తున్నాం. వారికి అవగాహన కల్పిస్తున్నాం. జిల్లా వ్యాప్తంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికీ ఆర్థిక సాయం అందిస్తాం.

– ఇ.శ్రీనివాస్, గృహనిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్

ఇసుక మాఫియా

▶ మొదటి పేజీ తరువాయి

సందేహం లేదు. ఉచిత ఇసుక ర్యాంపులను వాస్తవంగా డ్వాక్రా మహిళలు నిర్వహించాల్సి ఉన్నా వారి ముసుగులో అధికార పార్టీ పెద్దలు తమ గుప్పెట్లో పెట్టుకుని అక్రమ వ్యాపారం సాగించారని బాహాటంగానే ఆరోపణలు వినిపించాయి. ఉచిత ర్యాంపుల్లో కూలీలతో ఇసుక వెలికితీత జరపాల్సి ఉండగా యంత్రాలతో భారీగా ఇసుకను వెలికితీసి అక్రమార్జనకు పాల్పడ్డారు. ఉచితం పేరుతో ఇసుక ప్రజలకు గగనమైపోగా మరోవైపు ప్రభుత్వానికి ఏమాత్రం ఆదాయం లేకపోయింది. ఇసుక ఉచితం కానపుడే సాఫీగా పంపిణీ జరిగేదనీ, ఉచితం పేరుతో అడ్డగోలుగా దోచుకోవడం వల్ల ఇసుక మరింత భారంగా మారిందని ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

జిల్లాలో గోదావరి తీరం వెంబడి ఉన్న విలీన మండలాలు కుక్కునూరు, వేలేరుపాడుతో పాటు పోలవరం, కొవ్వూరు, నిడదవోలు, ఆచంట, పాలకొల్లు, నరసాపురం నియోజకవర్గాల్లో ఇసుకర్యాంపులు ఉన్నాయి. వీటిలో కొన్ని ర్యాంపులకు మాత్రమే అనుమతి ఉండగా మరికొన్ని చోట్ల అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు. ప్రస్తుతం గోదావరిలో నీటిమట్టం ఎక్కువగా ఉండడంతో ర్యాంపుల వద్ద ఇసుక తవ్వకాలకు వీలులేకపోయింది. పడవల్లో డ్రెడ్జింగ్ ద్వారా ఇసుకను తవ్వి రీచ్‌ల వద్ద ఇసుకను విక్రయిస్తున్నారు. మెట్టప్రాంతంలో ప్రధాన కాలువైన ఎర్రకాలువలో పోతవరం, జంగారెడ్డిగూడెం, రాజవరం నుంచి ఇసుక అక్రమంగా రవాణా జరుగుతోందని ఆరోపణలు వస్తున్నాయి.

గోదారి పెరిగితే.. ఇసుక ధరలూ పైపైకే..

ఏటా వర్షాకాలంలో గోదావరిలో నీటిమట్టం పెరిగితే ర్యాంపులు మునిగిపోతాయి. దీంతో పడవల్లో డ్రెడ్జింగ్ ద్వారా ఇసుకను సేకరించి రీచ్‌ల్లో అమ్ముతారు. అలాగే ర్యాంపులు పనిచేసినప్పుడే కొందరు వ్యాపారులు వేలాది యూనిట్ల ఇసుకను నిల్వచేస్తున్నారు. ర్యాంపులు మూసివేసినప్పుడు 3, 4 నెలల కాలంపాటు ఇసుక ధరలు భారీగా పెరిగిపోతున్నాయి. ఆ సమయంలో తమవద్ద నిల్వచేసిన ఇసుకను విక్రయించి వ్యాపారులు రాత్రికి రాత్రే కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నారు. ఇదంతా అధికార పార్టీ నేతల కనుసన్నల్లో జరుగుతుంది. వారికి ఎప్పటికప్పుడు వాటాలు కూడా అందుతుండడంతో ఇసుక మాఫియా అక్రమార్జన అడ్డూఅదుపు లేకుండా సాగిపోతోంది.

ఏడాదికి రూ.80 కోట్లపైనే అక్రమార్జన..!

జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఇసుక దందాలో ఏడాదికి రూ.80కోట్ల పైగా అక్రమార్జనను బడాబాబులు దోచుకుంటున్నారు. గత రెండు మూడేళ్లలో జిల్లా వ్యాప్తంగా అధికారికంగానైతే, అనధికారికంగానైతే సరాసరిన 15 ఇసుక ర్యాంపుల నుంచి ఇసుక రవాణా జరిగింది. ఆయా కేంద్రాల నుంచి ఒక్కో కేంద్రం నుంచి రోజుకు 500 యూనిట్ల చొప్పున మొత్తం 7,500 యూనిట్ల వరకు ఇసుక తరలిపోతోంది. ఒక్కో యూనిట్‌కు అదనంగా ఖర్చులు పోను రవాణా చార్జీలు కాకుండా కేవలం ఇసుకకే వినియోగదారుల వద్ద నుంచి 300 రూపాయలు పైగా వసూలు చేశారు. ఈ విధంగా ఏడాది పొడవునా సాగించిన అక్రమ వ్యాపారంతో ఇసుక మాఫియా దాదాపు రూ.80 కోట్లపైగా దోచుకుంటోంది.

కొత్త విధానంతో మార్పు వస్తుందా..?

ఉచిత ఇసుక విధానంలో అక్రమాలు జరుగుతుండడంతో ప్రభుత్వ వైఖరి పట్ల ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో ఇసుక లోడింగ్, రవాణాలకు ప్రభుత్వం కొత్త ధరలను ప్రవేశపెట్టింది. నిర్దేశించిన ధరల కంటే అధికంగా ఇసుక అమ్మితే క్రిమినల్ కేసులు పెట్టాలని నిర్ణయించింది. అయితే కొత్త నిర్ణయంతో ఇసుక ధరలు మరింత పెరిగే అవకాశం ఉండడంతో ఈ కొత్త విధానం పట్ల ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

రోడ్డు రమ్మంటోంది..!

- మద్యం వ్యాపారులకు ఊరట
- నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీల్లో వర్తించని 'సుప్రీం' ఆదేశాలు
- రహదారుల సమీపంలో దుకాణాల ఏర్పాటుపై స్పష్టత
- న్యాయశాఖ అభిప్రాయం కోరనున్న ఎక్సైజ్ అధికారులు
- కొందరికి ఖేదం.. మరికొందరికి మోదం



భీమవరం టౌన్: 'ఊరు పొమ్మంటోంది.. రోడ్డు రమ్మంటోంది..' అన్నట్టుగా ఉంది మద్యం వ్యాపారుల పరిస్థితి. జాతీయ, రాష్ట్ర రహదారులకు 500 మీటర్ల దూరంలో మద్యం దుకాణాల ఏర్పాటును నిషేధిస్తూ ఇచ్చిన తీర్పు నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీల పరిధిలో వర్తించదని పేర్కొంటూ తాజాగా సుప్రీంకోర్టు స్పష్టత ఇచ్చింది. జాతీయ, రాష్ట్ర రహదారులకు 500 మీటర్ల దూరంలో ఉన్న బార్‌లు, పబ్బులు, రెస్టారెంట్లు, మద్యం దుకాణాలను ఈఏడాది మార్చి 31లోపు తొలగించాల్సిందేనంటూ గతేడాది డిసెంబర్‌లో సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. దీనిపై కొందరు అప్పీల్‌కు వెళ్లగా ఆంధ్రప్రదేశ్‌లో ఈ నిర్ణయం అమలుకోసం జూన్ 30 వరకూ గడువు ఇచ్చింది. జూలై 1 నుంచి కొత్తం మద్యం విధానం అమలులోకి రావడంతో మద్యం దుకాణాలు, బార్‌లను రహదారులకు దూరంగా ఏర్పాటు చేశారు. ఈలోపు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర రహదారులను నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీ పరిధిలోకి తీసుకురావడంతో కొందరు రాష్ట్ర రహదారుల వెంబడి దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. సరైన ప్రాంతాలు దొరక్కపోవడంతో చాలా మంది తమ దుకాణాలను నివాసిత ప్రాంతాలు, విద్యాసంస్థలు, ఆలయాల సమీపాల్లో ఏర్పాటుచేయడంతో మహిళలు గళమెత్తారు. రాస్తారోకోలు, ధర్నాలతో ఉద్యమాలు చేపట్టారు. దీంతో ఎక్సైజ్ అధికారులు దిగివచ్చి దుకాణాలను తొలగించక తప్పలేదు. ఈ క్రమంలో మద్యం వ్యాపారులు దుకాణాల ఏర్పాటుకు సురక్షిత ప్రాంతాలను అన్వేషించి పెద్ద మొత్తం లీజు చెల్లించి పకడ్బందీగా రేకుల షెడ్లను, దుకాణాలు ఏర్పాటుచేసుకున్నారు.

పాత దుకాణాల్లో ఏర్పాటుకు యత్నాలు

సుప్రీంకోర్టు జాతీయ, రాష్ట్ర రహదారులకు 500 మీటర్ల దూరంలో మద్యం దుకాణాల ఏర్పాటును నిషేధిస్తూ ఇచ్చిన తీర్పు నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీల పరిధిలో వర్తించదని తాజాగా స్పష్టం చేయడంతో పెద్ద మొత్తంలో అడ్వాన్స్‌లు చెల్లించి దుకాణాలు ఏర్పాటుచేసుకున్న వ్యాపారులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. మహిళల ఆగ్రహంతో దుకాణాలు ఖాళీ చేసిన వ్యాపారులు ఊపిరి పీల్చుకుంటుండగా ఇప్పటికే భారీ మొత్తంలో పెట్టుబడులు పెట్టి ప్రజల ఆగ్రహం వ్యక్తంకాని చోట దుకాణాలు ఏర్పాటు చేసుకున్న వారు గందరగోళంలో పడ్డారు.

జాతీయ, రాష్ట్ర రహదారుల్లోని ఈ వ్యాపారులు పాత దుకాణాల్లోకి వెళ్లిపోయేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఎక్సైజ్‌శాఖ అధికారులు మాత్రం ఊపిరి పీల్చుకుంటున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా మహిళల ఆగ్రహాన్ని ఎక్సైజ్ శాఖ చవిచూడటమే ఇందుకు కారణం. కాగా సుప్రీంకోర్టు తాజాగా ఇచ్చిన స్పష్టతపై ఎక్సైజ్‌శాఖ ఉన్నతాధికారులు రాష్ట్ర న్యాయశాఖ అభిప్రాయం కోరుతున్నట్టు సమాచారం. సుప్రీంకోర్టు తాజాగా ఇచ్చిన స్పష్టతపై భీమవరంలో ఎక్సైజ్ సీఐ కె.బలరామరాజును వివరణ కోరగా విషయం వాస్తవమేనని తమ ఉన్నతాధికారులు న్యాయశాఖ అభిప్రాయాన్ని కోరుతున్నట్టు చెప్పారు. త్వరలో సమస్య పరిష్కారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కట్టలు తెగిన ఆగ్రహం

- వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో గర్భిణి మృతి
- అవగాహనారాహిత్యంతో చికిత్స
- ధర్మాజీగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద బాధితులు, గ్రామస్తుల ఆందోళన



ధర్మాజీగూడెం పీహెచ్‌సీ వద్ద ఆందోళనకారులతో మాట్లాడుతున్న పోలీసు

లింగపాలెం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, సిబ్బంది నిర్లక్ష్యంతో నిండు గర్భిణి మృతిచెందిన ఘటన లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో చోటుచేసుకుంది. ఈ సంఘటన ఆదివారం సంచలనం కలిగించింది. మృతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మఠంగూడెం గ్రామ శివారు సుందరరావుపేట గ్రామానికి చెందిన దేవరపల్లి తంబి భార్య విఘ్నేశ్వరి (23)కి నెలలు నిండటంతో శనివారం ఉదయం ధర్మాజీగూడెం పీహెచ్‌సీకి తీసుకువచ్చారు. సాయంత్రం 4 గంటల నుంచి పురుటి నొప్పులు రావడంతో స్టాఫ్ నర్సులు జ్యోతి, దుర్గ, గంగా వైద్యం మొదలుపెట్టారు. అప్పటి నుంచి రాత్రంతా విఘ్నేశ్వరి నొప్పులు భరించింది. ఈ సమయంలో విఘ్నేశ్వరి బాధను చూడలేక భర్త తంబి, కుటుంబసభ్యులు ఆమెను చింతలపూడి ఆస్పత్రికి తీసుకువెళతామని అడిగినా నర్సులు అంగీకరించలేదు. అవగాహనరాహిత్యంతో వైద్యసేవలు అందించారు. వైద్యాధికారి బి.మోజెస్ వినయ్‌కుమార్ గర్భిణిని కనీసం పట్టించుకోలేదు. ఆదివారం ఉదయం 9 గంటలకు వైద్యాధికారి ఆస్పత్రికి వచ్చినా కనీసం వచ్చి చూడలేదు. ఈ క్రమంలో ఉదయం 10 గంటల సమయంలో విఘ్నేశ్వరికి నర్సులు సీజేరియన్ చేసే ప్రయత్నంలో తీవ్ర రక్తస్రావమై మృతిచెందింది. విషయం తెలిసిన వైద్యాధికారి మోజెస్ సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ చేయడంతో పాటు అందుబాటులో లేరు. ముగ్గురు నర్సులు పీహెచ్‌సీలోని ఒక గదిలో గడివేసుకుని దాక్కున్నారు. విషయం తెలిసిన సుందరరావుపేట ప్రజలు పెద్ద ఎత్తున పీహెచ్‌సీకి తరలివచ్చి ఆందోళన చేశారు. డీఎంహెచ్‌ఓకు విషయాన్ని తెలియజేశారు. ఏలూరు–చింతలపూడి రహదారిపై ధర్నాకు దిగారు. ఎస్సై వి.క్రాంతికుమార్ వీరితో చర్చించారు. జిల్లా వైద్యారోగ్య శాఖ నుంచి విచారణాధికారిగా కె.సురేష్‌బాబు ఇక్కడకు చేరుకుని విచారణ చేపట్టారు. డాక్టర్ మోజెస్ మద్యం సేవించి, గుట్కాలు నములుతూ ఆస్పత్రిలో తిరుగుతుంటారని స్థానికులు ఆయనకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే పీతల సుజాత విషయాన్ని కలెక్టర్‌కు చెప్పడంతో ఆయన విచారణాధికారితో ఫోన్‌లో మాట్లాడారు. డాక్టర్ మోజెస్ వినయకుమార్‌ను సస్పెండ్ చేస్తూ క్రిమినల్ చర్యలకు ఆదేశించినట్టు తెలిసింది. తహసీల్దార్ బి.సోమశేఖరరావు, ధర్మాజీగూడెం సర్పంచ్ ఉప్పలపాటి వరప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు గారపాటి బుజ్జియ్య, సీఐ రాజేష్ తదితరులు బాధిత కుటుంబ సభ్యులతో చర్చించారు. న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. వైద్యాధికారి, సిబ్బందిపై కేసు నమోదు చేసి విఘ్నేశ్వరి మృతదేహన్ని ఏలూరు ప్రభుత్వాస్పత్రికి తరలించినట్టు ఎస్సై చెప్పారు.



గర్భిణి విఘ్నేశ్వరి మృతదేహం

వైద్యుల నిర్లక్ష్యంతోనే..



ధర్మాజీగూడెం ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యంతోనే నా భార్య కన్నుమూసింది. ఆస్పత్రిలో దాదాపు 17 గంటలపాటు నరకయాతన అనుభవించింది. సరైన వైద్యం అందలేదు. డాక్టర్ సరిగా స్పందించలేదు. సిబ్బంది అవగాహనలేమితో కాన్పు చేయలేక ప్రాణం పోగొట్టారు.

– తంబి, మృతురాలి భర్త

కనీసం డాక్టర్ పట్టించుకోలేదు



నొప్పులు ఎక్కువగా వచ్చి నరకయాతన పడుతుంది విఘ్నేశ్వరిని పంపించండి అని ప్రాధేయపడినా నర్సులు ఒప్పుకోలేదు. డాక్టర్‌ను వచ్చి చూడమన్నా చూడకుండా వెళ్లిపోయారు. కనీసం డాక్టర్ వచ్చి చూసి రిఫర్ చేసినా విఘ్నేశ్వరి బతికేది.

– చిట్లూరి ఝాన్సీరాణి, మృతురాలి వదిన

పేలిన సెల్‌ఫోన్



కొయ్యలగూడెం : చార్జింగ్ పెట్టిన సెల్‌ఫోన్ ఒక్కసారిగా పేలిన ఘటన పశ్చిమగోదావరి జిల్లా కొయ్యలగూడెం రాజీవ్‌నగర్‌లో ఆదివారం జరిగింది. స్థానిక ఎమ్మార్పీఎస్ నేత సనమండ్ర కనకరాజు ఆదివారం తన నివాసంలో ఎల్‌వైఎఫ్ సెల్‌ఫోన్‌కి చార్జింగ్ పెట్టారు. అయితే కొద్దిసేపటికే అది ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పేలింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

తవ్వుకునోళ్లకు తవ్వుకున్నంత..!

కొవ్వాడ కాలువలో యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు



పోలవరం మండలం వెంకటాపురం వద్ద కొవ్వాడ కాలువలో ఇసుకను ట్రాక్టర్లలో తరలిస్తున్న దృశ్యం

పోలవరం: కొవ్వాడ కాలువలో ఇసుక అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. గోదావరి ర్యాంపులు మూతపడటంతో ఇసుకకు డిమాండ్ పెరిగింది. వరదల కారణంగా గోదావరి తిన్నెలపై ఇసుక తవ్వే పరిస్థితి లేదు. దీంతో అక్రమార్కుల దృష్టి కాలువలపై పడింది. ప్రధానంగా పోలవరం మండలంలోని కొవ్వాడ కాలువలో ఇసుకను తవ్వి, గుట్టలుగా పోసి నిల్వచేసి, లారీల్లో దూరప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. మండలంలోని వెంకటాపురం వద్ద యంత్రాలతో ఇసుకను తవ్వేస్తున్నారు. ట్రాక్టర్లపై లోడింగ్ చేసి, సమీప ప్రాంతాల్లో గుట్టలుగా నిల్వ చేస్తున్నారు. ఇసుక తవ్వకాల వల్ల కాలువ గట్లకు ప్రమాదం పొంచి ఉందని, వరద వస్తే గండ్లు పడే అవకాశం ఉందని రైతులు గగ్గోలు పెడుతున్నారు. రాత్రీపగలూ తేడా లేకుండా కొవ్వాడ కాలువలో ఇసుకను తవ్వుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇసుకను తవ్వి యూనిట్ రూ.2 వేల వరకు అమ్ముతున్నారని రైతులు చెబుతున్నారు.

క్రికెట్ బుకీ అరెస్ట్

తాడేపల్లిగూడెం రూరల్ : పట్టణంలోని శాలిపేట జీకే జ్యూయలర్ సందులోని ఓ ఇంటిపై ఆదివారం సాయంత్రం పట్టణ ఎస్సై సీహెచ్ ఆంజనేయులు దాడి చేశారు. క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వానపల్లి సుబ్రహ్మణ్యం అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని మూడు సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్, టీవీ స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై సీహెచ్ ఆంజనేయులు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో గృహిణి మృతి

గోపాలపురం: అనుమానాస్పదస్థితిలో గృహిణి మృతిచెందిన సంఘటన మండలంలోని జగన్నాథపురం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై యు.లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. తాళ్లపూడి మండలం పోచవరానికి చెందిన పసుమర్తి సునీత (23)కు జగన్నాథపురం గ్రామానికి చెందిన గణపతితో ఏడేళ్ల క్రితం వివాహమైంది. రెండు రోజుల నుంచి కుటుంబ తగాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సునీత కలుపు మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. ఆమెను అత్తమామలు రాజమండ్రి ప్రభుత్వాస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం కన్నుమూసింది. మృతురాలి మేనమామ దుద్దుపూడి రవీంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆదివారం ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సునీతకు ఐదేళ్ల కుమార్తె ఉంది.

బోధన అర్హతకు చివరి అవకాశం

- జాతీయ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా 'డీఎల్ఈడీ' కోర్సు
- ఈ నెల 31 వరకూ పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్‌లో నమోదు
- శిక్షణ పొందని ప్రభుత్వ/ప్రైవేట్ టీచర్స్ దరఖాస్తు చేసుకోవాలి
- 2019 మార్చి తర్వాత అన్‌ట్రైన్డ్ టీచర్స్‌పై వేటు



తరగతి గదిలో బోధన చేస్తున్న ఉపాధ్యాయుడు

నిడమర్రు: విద్యాహక్కు చట్టం–2009 ప్రకారం ఉపాధ్యాయ కోర్సుల్లో శిక్షణ పొందని ఉపాధ్యాయులు పాఠశాలల్లో పాంత్యాంశాలు బోధించేందుకు అనర్హులు. ఈ నిబంధన ప్రభుత్వ/ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు వర్తిస్తుంది. ఇప్పటివరకూ ఎటువంటి శిక్షణ పొందకుండా పనిచేస్తున్న టీచర్స్ అందరూ ఉపాధ్యాయ శిక్షణకు సంబంధించిన డిప్లొమో ఇన్ లెర్నింగ్ ఎడ్యుకేషన్(డీఎల్ఈడీ) కోర్సు చదివేందుకు అవకాశం కేంద్ర ప్రభుత్వం కల్పించింది. ఆ వివరాలు తెలుసుకుందాం.

దూర విద్యా విధానంలో

జాతీయ సార్వత్రిక విద్యాపీఠం సార్వత్రిక దూరవిద్య కార్యక్రమం ద్వారా 'డీఎల్ఈడీ' కోర్సును 2019 మార్చి 31లోపు పూర్తిచేసిన గురువులు మాత్రమే ప్రభుత్వ/ప్రైవేట్ పాఠశాలల్లో బోధించే అవకాశం కల్పిస్తున్నట్టు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కె. సంధ్యారాణి ప్రకటించారు. 2019 తర్వాత శిక్షణ పొం దని టీచర్స్‌ను విధుల నుంచి తొలగిస్తామని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు, దీనికి సంబం ధించి అన్‌ట్రైన్డ్ టీచర్ రిజిస్ట్రేషన్‌ను పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకుంటున్నారు. ఈ అన్‌ట్రైన్డ్ టీచర్స్ రిజిస్ట్రేషన్ ప్రక్రి య ఈ నెల 31లోపు పూర్తిచేయాలని డీఈవో లకు ఆదేశాలు అందాయి. ఆసక్తిగల శిక్షణ పొందని ప్రభుత్వ/ప్రైవేట్ టీచర్స్ ఆన్‌లైన్‌లో వారి పేర్లు, వివరాలు నమోదు చేసుకోవల్సి ఉంది.

డేటాను ఎన్ఐఓఎస్‌కు బదిలీ

పాఠశాల విద్యాశాఖ కమిషనర్ వెబ్‌సైట్‌లో ఈ నెల 31లోపు రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు డేటాను ఆయా జిల్లాల విద్యాశాఖాధికారుల ధ్రువీకరణ నిమిత్తం పంపి, డీఈవోలు ధ్రువీకరించిన డేటాను జాతీయ సార్వత్రిక విద్యాపీఠం వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తారు. అనంతరం రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన వివరాలు సార్వత్రిక విద్యాపీఠం నుంచి అభ్యర్థులకు ఎస్ఎంఎస్ రూపంలో అందుతుంది. సెప్టెంబరు 15లోపు ఎస్ఐవోఎస్ పోర్టల్‌లో లాగిన్ అయి ఆన్‌లైన్ ద్వారా కోర్సుకు సంబంధించిన ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. మొదటి సంవత్సరం కోర్సు ఫీజు రూ.4,500 ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలి.

ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ ఇలా..

www.cse.ap.gov.in వెబ్‌సైట్‌లో కనిపించే ముఖ చిత్రంలో టీచర్ కార్నర్ క్లిక్ చేసి ఎన్ఐవోఎస్–అన్‌ట్రైన్డ్ టీచర్స్ రిజిస్ట్రేషన్ కాలం క్లిక్ చేయాలి. అక్కడ ప్రొఫారం–1లో ప్రభుత్వ/జెడ్పీ/మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల మేనేజ్‌మెంట్, ప్రొఫారం–2లో ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్/ప్రైవేట్ మేనేజ్‌మెంట్ టీచర్స్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ప్రభుత్వ యాజమాన్య ఉపాధ్యాయులైతే టీచర్ కోడ్ తోనూ, ప్రైవేట్ పాఠశాల టీచర్స్ అయితే స్కూల్ యూడైస్ కోడ్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.

రిజిస్ట్రేషన్ సమయంలో అప్‌లోడ్ చెయ్యాల్సినవి

- శిక్షణ పొందని టీచర్స్ ఇన్ సర్వీస్ సర్టిఫికెట్ (2017 ఆగస్టు 1 నాటికి రెండేళ్ల కనీస సర్వీసు ఉండాలి)కు సంబంధించిన స్కూల్ ప్రిన్సిపల్/హెడ్ మాస్టర్ జారీ చేయాలి
- ఇంటర్‌మీడియట్ విద్యార్హత సర్టిఫికెట్
- ఇంటర్మీడియట్ హాల్‌టికెట్
- స్వయం పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు జాతీయ సార్వత్రిక విద్యాపీఠానికి సంబంధించిన స్వయం పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో ఈ కోర్సు అభ్యసించాల్సి ఉంటుంది. ఈ కోర్సుకు సంబంధించిన మొదటి టర్మ్ ఈ ఏడాది అక్టోబర్ 3 నుంచి 2018 జూన్ 18 వరకూ ఉంటుంది. రెండో టర్మ్ 2018 జూన్ 25 నుంచి 2019 మార్చి 31 వరకూ ఉంటుంది. మొదటి టర్మ్ కోర్సు మెటీరియల్‌ను స్వయం పోర్టల్ ద్వారా అప్‌లోడ్ చేస్తారు. మరిన్ని వివరాలకు www. nios.ac.in వెబ్‌సైట్‌ను సందర్శించండి.

టీచర్ శిక్షణకు ఇదే చివరి అవకాశం

ఎటువంటి టీచర్ ట్రెనింగ్ తీసుకోని టీచర్స్‌కు ఇది చివరి అవకాశం అని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ డీఎల్ఈడీ కోర్సు పూర్తిగా దూర విద్యా విధానంలో ఆన్‌లైన్ పద్ధతిలో స్వయం పోర్టల్ ద్వారా నిర్వహిస్తారు. 2019 మార్చి తర్వాత ప్రభుత్వ/ప్రైవేట్ పాఠశాలల్లో అన్‌ట్రైన్డ్ టీచర్స్ ఉంటే తొలగిస్తాం.

– ఆర్ఎస్ గంగాభవాని, డీఈవో

భవిష్యం

మేషం: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో ఆదరణ. దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. భూలాభాలు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు తొలగుతాయి.

వృషభం: చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు హోదాలు.



మిథునం: మిత్రులతో మాటపట్టింపులు. ధనవ్యయం. పనులు ముందుకు సాగవు. ప్రయాణాలు వాయిదా. వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి. ఉద్యోగులకు వివాదాలు.

కర్కాటకం: రుణయత్నాలు. ప్రయాణాలలో అవాంతరాలు. బంధువులతో విభేదాలు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

సింహం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆసక్తికర సమాచారం. ఇంటాబయటా అనుకూలం. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

కన్య: కుటుంబసభ్యులతో స్వల్ప వివాదాలు. ఆర్థిక లావాదేవీలు మందగిస్తాయి. శ్రమాధిక్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటుంది.

తుల: పలుకుబడి పెరుగుతుంది. ఆస్తిలాభ సూచనలు. ప్రముఖులతో పరిచయాలు. బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలలో కొత్త పెట్టుబడులు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

వృశ్చికం: కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక లావాదేవీలు మందకొడిగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొన్ని మార్పులు.

ధనుస్సు: పలుకుబడి పెరుగుతుంది. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల నుంచి శుభవార్తలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు సంతోషకర సమాచారం.

మకరం: నూతన ఉద్యోగప్రాప్తి. చిన్ననాటి మిత్రుల కలయిక. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

కుంభం: పనుల్లో ప్రతిబంధకాలు. రాబడికి మించిన ఖర్చులు. అనారోగ్యం. కుటుంబ సభ్యులతో విభేదాలు. వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి. ఉద్యోగులకు పనిఒత్తిడులు.

మీనం: కుటుంబసభ్యులతో వైరం. శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు

ఏలూరు వాతావరణం

గరిష్టం : 31.0 | కనిష్టం : 26.8

నేడు : పిల్ల గాలులు వీస్తాయి. ఓ మోస్తరు వేడి ఉక్కపోత. ఉదయం, సాయంత్రం, రాత్రి వాతావరణం ఆహ్లాదం. ఆకాశం మేఘావృతం. గరిష్టం 31 డి.సె. కనిష్టం 25 డి.సె.

రేపు : ఓ మోస్తరు గాలులు వీస్తాయి. ఆకాశం మేఘావృతం. పగలు వేడి, ఉక్కపోత. ఉదయం కూడా ఓ మోస్తరు వేడి వాతావరణం. గరిష్టం 31 డి.సె. కనిష్టం 26 డి.సె.

బుధవారం : కొన్ని ప్రాంతాల్లో వర్షం పడే అవకాశం ఉంది. పిల్ల గాలులు వీయవచ్చు. పగలు వేడి, ఉక్కపోత. ఆకాశం మేఘావృతం. గరిష్టం 32 డి.సె. కనిష్టం 26 డి.సె.

తిరుమల సమాచారం



తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 27 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు

రూ.50 గదులు – ఖాళీ లేవు

రూ.100 గదులు – ఖాళీ లేవు

రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు

వసంతోత్సవం – ఖాళీ లేవు

ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ

బులియన్ నరసాపురం

24 క్యారెట్ల బంగారం

10 గ్రాముల ధర రూ.29,670

22 క్యారెట్ల బంగారం

10 గ్రాముల ధర రూ.27,740

వెండి కిలో ధర రూ.39,530

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45	నిరీక్షణ
ఉ.07.00	నంద్యాల జడ్జిమెంట్
ఉ.07.30	నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.00	నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.30	నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.00	నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.30	నంద్యాల జడ్జిమెంట్
మ.12.00	నంద్యాల జడ్జిమెంట్
మ.02.30	డాక్టర్స్ టైమ్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
సా.06.30	పండగ వేళ
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజైన్ స్టోరీ

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్

ఉ.07.00 ప్రేమకు స్వాగతం
ఉ.09.30 శివశంకర్
మ.12.00 కార్తికేయ
సా.06.00 లడ్డూబాబు
రా.09.00 పంజా




మూవీస్ నౌ

ఉ.10.00 ఏలియన్స్ ఇన్ ద ఎటిక్
ఉ.11.50 రష్ అవర్ 3
సా.04.45 డాన్ ఆఫ్ ద డెడ్
సా.06.45 థోర్
రా.09.00 ద కంజ్యూరింగ్



హెచ్‌బీవో

ఉ.06.00 జోనా హెక్స్
ఉ.10.52 ద డార్క్ నైట్
మ.01.23 ఐపీ మ్యాన్ 3
సా.05.00 ద అకౌంటెంట్
రా.10.49 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్

ఉ.06.56 టర్బో
ఉ.08.47 ఇండిపెండెన్స్ డే
మ.01.22 చైనీస్ జోడియాక్
మ.03.46 ద అవెంజర్స్
సా.06.42 గూస్‌బమ్స్



మా మూవీస్

ఉ.07.00 ఆడవాళ్లే అలిగితే
ఉ.09.00 సోగ్గాడు
మ.12.00 షాపింగ్ మాల్
సా.05.00 నమో వెంకటేశ
రా.09.00 దేవరకొండ వీరయ్య



జీ క్లాసిక్

ఉ.06.17 కాళీచరణ్
ఉ.09.21 జిగ్రీ దోస్త్
మ.12.36 హైసీయత్
రా.07.00 కుందన్
రా.09.00 శేష్‌నాగ్

రైల్వే సమాచారం

కొవ్వూరు రూరల్

కొవ్వూరు నుంచి విజయవాడ వెళ్లే రైళ్ల వివరాలు

నంబర్	పేరు	సమయం
52272	రాయగడ–విజయవాడ పాసింజర్	01–39
17479	పూరీ–తిరుపతి	03.39
67262	రాజమండ్రి–విజయవాడ	04.03
07978	రాజమండ్రి–రాయనపాడు(పుష్కర్ స్పెషల్)	04.30
57232	కాకినాడ పోర్ట్–విజయవాడ	06.28
57258	కాకినాడ పోర్ట్–తిరుపతి	09.33
17240	సింహాద్రి ఎక్స్‌ప్రెస్	10.53
57226	విశాఖ–విజయవాడ	13.57
17644	సర్కార్ ఎక్స్‌ప్రెస్	16.02
17488	తిరుమల	17.33
67299	రాజమండ్రి–విజయవాడ	17.45
12737	గౌతమి ఎక్స్‌ప్రెస్	21.53
07939	రాజమండ్రి–తిరుపతి(పుష్కర్ స్పెషల్	22.12

విశాఖపట్నం వైపు....

57271	రాయగడ	00–30
57264	నర్సపూర్–విశాఖ	02.06
17738	గౌతమి	05.20
17487	తిరుమల ఎక్స్‌ప్రెస్	05.33
67300	విజయవాడ–రాజమండ్రి	08.40
57225	విజయవాడ–విశాఖ	11.51
17239	సింహాద్రి	12.48
57321	భీమవరం–రాజమండ్రి	16.35
57257	తిరుపతి–కాకినాడ	17.50
57231	విజయవాడ–కాకినాడ	20.14
67261	విజయవాడ–రాజమండ్రి	21.35
77241	భీమవరం–రాజమండ్రి	22.50
12480	తిరుపతి–పూరీ	23.27

రిపోర్టర్ల ఫోన్ నంబర్లు : ఆచంట - జేఎం మోహన్, 97053 46806, పెనుగొండ - జి. శ్రీనివాసరావు, 97054 01918, పెనుమంట్ర - ఎస్. జయ రామకృష్ణ, 99081 63555, పోడూరు - బి.చిట్టిబాబు, 73309 35849



ప్రమాదాల కూడలి



ప్రమాద ఘంటికలు మ్రోగిస్తున్న పెనుగొండ లింగాల వీధి మొగ



ఇటీవల జరిగిన ప్రమాదంలో మృత్యువాత పడిన ఇద్దరు వ్యక్తులు

పెనుగొండ :

పెనుగొండలో లింగాల వీధి మొగ ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. ఈ కూడలిలో నిత్యం ఏదో ఒక ప్రమాదం జరుగుతుండటంతో ప్రజలు హడలి పోతున్నారు. ఈ కూడలిలో జరిగిన ప్రమాదాల్లో ఏడాది కాలంలో నలుగురు మృత్యువాత పడగా, పలువురు త్రీవ గాయాల పాలయ్యారు. పెనుగొండలో ప్రధాన వీధి లింగాల వీధి. పెనుగొండ-నర్సాపురం రోడ్డు కలిసే ప్రాంతం ప్రమాద జోన్‌గా మారింది. ఇదే ప్రాంతంలో ఇటీవలే నిర్మించిన బెయిలీ బ్రిడ్జి ఉండడం, రహదారి మలుపు తిరిగి ఉండడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించే పరిస్థితి లేదు. దీనికి తోడు మలుపు ప్రారంభంలోనే ప్రధాన వీధిలో నుంచి వాహనాల రాకపోకలు, పాదచారుల రాకపోకలు, ద్విచక్రవాహనాల రాకపోకలు అధికంగా ఉంటుంటాయి. దీంతో రాష్ట్ర రహదారిపై వేగంగా వచ్చే వాహనాలను గుర్తించ లేక ప్రమాదాల బారినపడుతున్నారు. వేగంగా ఇక్కడ మలుపు తిరుగుతూ వచ్చిన వాహనం అయ్యప్పస్వామి ఆలయం వద్ద పాలకొల్లుకు చెందిన ఓ వ్యక్తిని ఢీకొట్టడంతో అతను మరణించాడు. మలుపులో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్ద కొఠాలపర్రుకు చెందిన ఓ వ్యక్తి మృతి చెందాడు. వారం క్రితం చెరుకువాడకు చెందిన ఓ యువకుడు, పెనుగొండ రామచంద్రరావుపేటకు చెందిన ఓ వ్యక్తి కలసి ఉదయం పనికి వెళుతూ వెళుతూ మలుపులోకి వచ్చి ట్రాక్టరును ఢీకొని ఘటనా స్థలంలోనే తుది శ్వాస విడిచారు. ప్రాణాలు విడిచిన వారి సంగతి ఇలా ఉంటే తీవ్ర గాయాలు పాలైన వారు చాలా మంది ఉన్నారు. పోలీస్‌స్టేషనుకు చేరకుండా మోటారు సైకిళ్ల ప్రమాదాలు, మలుపు వద్ద అదుపు తప్పి పడిపోవడం వంటి ఘటనలు అధికంగానే ఉంటున్నాయి. ప్రమాద కూడలిగా పేర్గాంచడంతో తెలిసిన వారు ఎంత జాగ్రత్తగా వెళ్లినా ఎదురుగా వేగంగా వచ్చే వాహనాలతో ప్రమాదాలకు గురవుతున్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. బెయిలీ బ్రిడ్జి సమీపంలోనూ, మలుపు అనంతరం స్పీడు బ్రేకర్లు గాని, బారికేడ్లు గాని ఏర్పాటు చేయడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని చెబుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రమాద నివారణకు సత్వర చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేస్తున్నారు.

186 మందికి వైద్య పరీక్షలు



మానవత వైద్య శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యసిబ్బంది

ఆచంట : మండల మానవత ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఉమా రామేశ్వరస్వామి సత్రంలో నిర్వహించిన ఉచిత డయాబెటిక్ క్యాంపుకు పెద్ద ఎత్తున రోగులు తరలివచ్చారు. విజయవాడకు చెందిన వీజీఆర్ డయాబెటిక్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి చెందిన వైద్యాధికారులు, సిబ్బంది 186 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మారుమూల గ్రామాల్లో ఉచిత వైద్యసేవలు అందించడం పై వైద్యాధికారులను పలువురు అభినందించారు. జిల్లా మానవత డైరెక్టర్ నెక్కంటి వేణుగోపాలకృష్ణ, మండల మానవత అధ్యక్షుడు నంబూరి అంజిబాబు, రీజనల్ కన్వీనర్ బి.విద్యాసాగర్, మండల కన్వీనర్ నెక్కంటి శివన్నారాయణ, కొమాండూరి రంగస్వామి, మండల కార్యదర్శి ఉద్దగిరి కామేశ్వరరావు, మానవత సభ్యులు వేండ్ర శ్రీనివాసు, మన్నె రమేష్, హరి దక్షిణామూర్తి, తూట సూరిబాబు, ఒబిలిశెట్టి ప్రసాదు పాల్గొన్నారు.

బంగారం మెరుగు పెడతామని మోసం

పోడూరు : బంగారం మెరుగు పెడతామని చెప్పడంతో నమ్మి 3 కాసుల బంగారు ఆభరణాలు ఇచ్చిన మహిళ మోసపోయిన ఉదంతమిది. పోడూరులో శనివారం ఇద్దరు వ్యక్తులు బంగారు ఆభరణాలు మెరుగు పెడతామంటూ సంచరించారు. వీరి మాటలు నమ్మి స్థానిక మెయిన్ పాఠశాల సమీపంలో నివసించే కూనపరాజు వరలక్ష్మి తన రెండు బంగారు గాజులు, ఒక గొలుసు మెరుగు పెట్టమని ఇచ్చింది. మెరుగు పెట్టేందుకు ఆ ఆభరణాలను వారు ఒక ద్రావణంలో వేస్తున్నట్లుగా నటించారు. ఆ వ్యక్తులు అక్కడే ఆభరణాలను మహిళ కళ్లుగప్పి కాజేశారు. కాని బాధితురాలు వరలక్ష్మి మాత్రం ఆభరణాలు ద్రావణంలోనే ఉన్నాయనుకుంది. కొద్దిసేపటి తరువాత ఆభరణాలను ద్రావణంలోచి బయటకు తీయాలని చెప్పి వారు అక్కడి నుంచి ఉడాయించారు. కొంతసేపటికి ద్రావణంలో బంగారం లేకపోవడంతో మోసపోయినట్లు గ్రహించి బాధితురాలు లబోదిబోమంది. స్థానిక పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి జరిగిన మోసంపై ఫిర్యాదు చేసింది. ఎస్సై కె.రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్



■ డైరెక్ట్‌:10th, ఇంటర్, డిగ్రీ, PG, M.Phill, Phd, డిప్లొమా, B.Tech, D,B,M.ఫార్మసీ, అడ్మిషన్స్–2017 TTC,B.Ed,UGP.Ed,B.P.Ed,HPT,TPT. 9133510357,9441579357,95333 32611 [G-597391]

■ **Complete B.Tech, Diploma,** D/B Pharm, Any Degree, P.G., Ph.D., L.L.B., Inter, 10th in 6 months only, VJA. 9014122266 [B-581148]

PLOT FOR SALE

■ విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/–, 8200/– మీ సొంతం. ✆ 96403 08635 [B-431]



GOLD FINANCE

■ బంగారం బ్యాంకులో, ప్రైవేట్ సంస్థలో తాకట్టులో ఉన్నటువంటి బంగారాన్ని విడిపించి అధిక రేటుకు కొనబడును. స్పాట్ క్యాష్, నో చార్జీస్ సంప్రదించండి : 87906 24566. [P-856318]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 99088 18688 [B-513]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6189]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0064]

■ బ్యాంకులు/సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొబడును. సంప్రదించండి : 96039 41444. [P-856311]

BUSINESS OFFER

■ **Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు** సంస్థలలో తాకట్టులో ఉన్నవి, విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595429]

HEALTH CARE

■ బొల్లి, తెల్లమచ్చలు, సొరియాసిస్‌లకు ఎటువంటి పత్యం లేని చికిత్స కలదు. మందులు ఉచితంగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647, 79953 92747 [G-597359]

WEIGHT LOSS

■ 5 వారాలలో డైట్ లేకుండా 8–10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923767. [HA-14276]



■ కేంద్ర ప్రభుత్వం ద్వారా ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇచ్చుటకు మండలాల వారిగా కో ఆర్డినేటర్స్ కావలెను.ఆశక్తి గల వారు సంప్రదించండి : 91331 13298, 84648 47571. [P- 856163]

■ భీమవరం నందు చిన్న కిరాణాషాపులో పని చేయుటకు అనుభవం గల వర్కర్ కావలెను.జీతం:6000పై/అనుభవం లేని వార్కి కూడా ప్రాధాన్యత.జీతం:5000 పై కలదు.టైమ్ 9.00 టు 8.30 సంప్రదించండి : 98498 87842. [P- 2713]

■ **సూర్య హాస్పటల్:** కొప్పాక (ఏలూరు నుండి 7కి।।మి) నందు పనిచేయుటకు ANM , GNM , B.Sc నర్సులు(F), DMLT , MLT ల్యాబ్ టెక్నిషియన్ & X-ray టెక్నిషియన్ కావలెను.వసతి కలదు.సంప్ర॥:94905 20771. [P- 856206]

■ **SBI Life Insurence** లో Insurence Advisor గా చేరండి. Attractive Commissions , Extra Benefits తో పాటు Salaried Employee గా పదోన్నతి పొందె అవకాశం.సంప్రదించండి: 77993 18999. [P- 856040]

■ **10th, ఇంటర్, ఆపైన చదివిన వారికి** MNC కంపెనీలో జాబ్స్ (Males) Age : 18-26 నెలకు మంచి సంపాదన. రూం, ఫుడ్ ఫ్రీ. ✆ 74166 37956 [B-0063]

■ **భీమవరంలో పనిచేయుటకు సెక్యూరిటీ** సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, 8గం॥ డ్యూటీ, PF, ESI సంప్ర: ఫస్ట్ గార్డ్ సెక్యూరిటీ కంపెనీ, ✆ 9949165747, 9985158555. [B-599105]

■ ఇండియన్ ఆర్మీ, నేవీ, **BSF, CRPF,** సివిల్, రైల్వే పోలీస్ ప్రత్యేక శిక్షణతో ఉద్యోగం పొందండి. అ॥ 8th-డిగ్రీ (ట్రైనింగ్‌లో హాస్టల్) సం॥ మార్గదర్శి డిఫెన్స్, హన్మకొండ, WGL. 9502535428 [W-596577]

■ **Hyd. లోని MMC హెల్త్‌కేర్ నందు పనిచేయుటకు** ఆయాలు, నర్సులు, వార్డ్ బాయ్స్ కావలెను. జీ: 8–12వేలు. రూం+ భోజనం ఫ్రీ. సంప్ర: RTC కాలనీ, తిరుమలగిరి, Hyd. 9000638842. [HA-9242]





గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలిం చిన పిదప ప్రతి స్పందించాల్సింది గా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈవారం వ్యవసాయ సూచనలు

నాట్లు ఆలస్యమైతే వరి పంటపై ఉల్లికోడు దాడి

వరి, మినుము, పెసర వంటిపంటల్లో ఆశించే తెగుళ్ల నుంచి పంటలను రక్షించుకునేందుకు ఈ క్రింది సూచనలను పాటించి రైతులు పంటలను రక్షించుకోవచ్చు.

వరి

వరి నాట్లు ఆలస్యమైనపుడు ఉల్లికోడు ఆశించే అవకాశం ఉంది. నాటిన తర్వాత ఈ పురుగు ఆర్థిక నష్ట పరిమితి స్థాయి దాటినట్లయితే ఎకరానికి 10 కిలోల కార్బొఫ్యూరాన్ 3జీ లేదా ఫోరేట్ 10జీ 5కిలోలు నాటిన 10–15 రోజుల మధ్య వేసి నివారించాలి. పురుగు ఉధృతి ఎక్కువగా మరలా 15 రోజులకు క్లోరోఫైరిఫాస్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

- వరి తర్వాత వరి పండించే విధానంలో తెగుళ్ల అధికంగా పంటను ఆశించేందుకు అవకాశం ఏర్పడుతుంది. కనుక రెండో పంట తర్వాత మరియు నాట్లకి ముందు పొలంలో గత పంట అవశేషాలు, కలుపు మొక్కలను పూర్తిగా తొలగించాలి.

మినుము మరియు పెసరలో వచ్చు తెగుళ్ల నివారణ

తలమాడు లేదా మొవ్వు కుళ్లు : వైరస్‌వలన కలిగే తెగులు. దీని వ్యాప్తికి తామర పురుగులు దోహదపడతాయి. ముఖ్యంగా బెట్ట వాతావరణంలో ఈ తెగులు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. మొక్క పెరిగే తలభాగం మాడి మొక్కలు ఎ ండిపోతాయి. ఆకుల అంచులు వెనుకకు ముడుచుకుని గిడసబారి రాలిపోతాయి. ఈనెలు రక్త వర్ణానికి మారతాయి. ఈ తెగులును నివారించాలంటే తామర పురుగులను నియంత్రించాలి. వీటి నివారణకు 200 గ్రాముల ఎసిఫేట్ లేదా 320 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా ఫిప్రోనిల్ 300 మి.లీ. లేదా డైమిథోయేట్ 400 మి.లీ. లేదా స్పైనోశాడ్ 60 మి.లీ. ఉధృతిని బట్టి వారం రోజుల వ్యవధిలో మందులను మార్చి మార్చి పిచికారీ చేయాలి. ఒక అడుగు ఎత్తులో నీలిరంగు జిగురు అట్టలను ఎకరానికి 20 ఉంచినట్లైతే తామర పురుగుల ఉధృతిని తెలుసుకొనవచ్చును.

పల్లాకు తెగులు (ఎల్లో మొజాయిక్) : పల్లాకు తెగులుసోకిన మొక్కలను మరియు ఇతర కలుపు మొక్కలను పీకి నాశనం చేయవలెను. ఈ వైరస్ తెగులుసంక్రమణకు తెల్లదోమ వాహకంగా ఉపయోగపడుతుంది. పైరుపై ఒక అడుగు ఎత్తులో పసుపు రంగు రేకులను గాని అట్టలను గాని ఉంచి వాటి మీద ఆముదం గాని లేక గ్రీజు గాని పూసినట్టయితే తెల్లదోమ ఉధృతిని తెలుసుకోవచ్చును. తెల్లదోమ నివారణకు ట్రైజోఫాస్ 1.25 మి.లీ. లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ.గాని లేక మెటాసిస్టాక్స్ 2 మి.లీ. లేక ఎసిటామిప్రిడ్ 0.2 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పురుగుల ఉధృతిని బట్టి 7 నుంచి 10 రోజుల వ్యవధిలో మందులను మార్చి మార్చి పిచికారీ చేయాలి.

ఆకుమచ్చతెగులు : ఈ తెగులు సోకిన ఆకులపై గోధుమ రంగు గుండ్రని చిన్న చిన్న మచ్చలు కనిపించి అనకూల వాతావరణ పరిస్థితుల్లో ఈ మచ్చలు పెద్దవై ఆకులు ఎండిపోతాయి. దీని వలన కాయల్లో గింజలు సరిగా నిండవు. దీని నివారణకు లీటరు నీటికి 2.5 గ్రాముల మాంకోజబ్ లేదా 1 గ్రాము క్లోరోథలోనిల్ లేదా 1 గ్రాము కార్బెండిజిమ్ లేదా 1 గ్రాము థయోఫినేట్ మిథైల్‌ను కలిపి వాడటం వలన ఆకుమచ్చ తెగులుతో పాటు బూడిద తెగులును కూడా నివారించవచ్చు.

మొక్కజొన్న

మొక్కజొన్న విత్తిన 20 మరియు 35 రోజుల దశలలో పైరుతో పాటుగా మొలిచి పెరుగుతున్న కలుపు మొక్కల నివారణకు సాళ్ల మధ్య అంతర కృషి చేయాలి. అంతర కృషి చేయడానికి అవకాశం లేని చోట్ల కలుపు మందులు ఉపయోగించి కలుపు నివారణ చేపట్టవచ్చు.

- 2, 4–డి అమోనియం సాల్టు (58 శాతం) ఎకరానికి 400 మి.లీ. మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేస్తే వెడల్పు ఆకుల కలుపు మొక్కలు, లేత దశలో ఉన్న తుంగను నివారించవచ్చు.
- గడ్డి జాతి మరియు వెడల్పాటి కలుపు ఉన్నప్పుడు మొక్కజొన్న మొక్కల పైన పడకుండా తగిన జాగ్రత్తతో పారాక్వాట్ (24శాతం) మందు 1.0 లీ/ ఎకరానికి చొప్పున 200 లీటర్ల నీటితో కలిపి పిచికారీ చేసి కలుపు నివారణ చేయవచ్చు.
- టెంబోట్రయాన్ (34.4 శాతం) 115 మి.లీ./ఎకరానికి లేక టోప్రామిజోన్ (33.6శాతం) 30 మి.లీ./ఎకరం మొక్కజొన్న విత్తిన 20–30 రోజులకు పిచికారీ చేసి మొక్కజొన్న పెరిగే దశలో వచ్చే అన్ని రకాల కలుపు మొక్కలను నివారించవచ్చు.
- ఈ మందుల వలన మొక్కజొన్న పైరుకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. మొక్కజొన్నలో 45 రోజలు వరకు కలుపు లే కుండా యాజమాన్యం చేస్తే ఆ తర్వాత పైరు పెరిగి సాళ్ల మధ్య దూరం కమ్ముకోవడం వలన కలుపు బెడద ఉండదు.

చెరకు

- వర్షాకాలంలో చెరకు తోటల్లో నీరు నిలబడకుండా మురుగునీటి కాలువల ద్వారా పంట పొలం నుంచి వర్షం నీటిని తీసివేయాలి.
- డిసెంబర్– జనవరిలో నాటిని మొక్కతోటలకు మరియు మోడెం తోటలకు మొదళ్ల దగ్గరకు మట్టిని ఎగద్రోయడం మరియు జడ చుట్లు వేయడం వలన వర్షాకాలపు అధిక వర్షాలకు మరియు ఈదురు గాలులకు తోటలు పడి పోకుండా పోతాయి.

వేరు శనగ

- రాయలసీమ మరియు కోస్తా జిల్లాల్లో మొదట విత్తిన వేరుశనగ పూత మరియు పిందె దశలో ఉంది. ఈ దశలో తామరపురుగు, ఆకు ముడత పురుగు, శనగపచ్చ పురుగు, పొగాకు లద్దె పురుగు మరియు వేరు పురుగులను గమనించడం జరిగింది.
- వేరుశనగపై ఆశించిన తామర పురుగులు మరియు పచ్చ దోమలు ఆశించిన ఆకుల్లోని రసమును పీల్చి మొక్కలు ఎదగకుండా నష్ట పరచును. వీటి నివారణకు నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 17.8 ఎస్ఎల్ 60 మి.లీ./ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.
- తేలికపాటి ఇసుక భూముల్లో వేరుశనగను సాగు చేసిన ప్రాంతాల్లో వేరు పురుగు ఆశించే అవకాశము ఉంది. పొలంలో వరుసల్లో మొక్కలు ఎండిపోవడం గమనించగానే కార్బొఫ్యూరాన్ 3జీ గుళికలను 5గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ల వద్ద తడిచే విధంగా పిచికారీచేయాలి.
- ఆకు ముడత పురుగు ఆశించడం వలన ఆకులు గూడు కట్టుకుని ఉంటాయి. గొంగళి పురుగు ఆకుపచ్చని పొరను కొరకడం వలన ఆకులన్నీ ఎండిపోయి మొక్క పెరుగుదల ఆగిపోతుంది. ఈ పురుగు నివారణకు క్వినాల్‌ఫాస్ మందును 200 మి.లీ./ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీచేయాలి.
- ఆకులపై రంధ్రాలు చేసి పూర్తిగా కొరికి తినే శనగపచ్చ పురుగు మరియు పొగాకు లద్దె పురుగుల నివారణకు నొవల్యూరాన్ 200 మి.లీ. లేదా ఫ్లూబెండి ఎమైడ్ 40 గ్రాములు /ఎకారానికి 200 లీటర్ల నీళ్లలో కలిపి పిచికారీ చేయాలి.

మరిన్ని వివరాలకు మీజిల్లాలోని ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ లేదా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్‌ను సంప్రదించగలరు. రైతులు మరిన్ని సలహాల కోసం ఈ ఉచిత ఫోన్‌కాల్‌కు కూడా కాల్‌చేయవచ్చు - 1800 425 0430, - డా.కె.రాజారెడ్డి, విస్తరణ సంచాలకులు, ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, గుంటూరు - 522 509

రొయ్య.. అధరందయ్యా

- దిగుబడి తగ్గడంతో ధరల పెరుగుదల
- సగంపైగా తగ్గిన ఎగుమతులు
- 25 కౌంట్ కిలో రూ.540
- వైరస్ దెబ్బతో చెరువులు ఖాళీ



భీమవరం ప్రాంతంలో రొయ్యలు పట్టుబడి పడుతున్న రైతులు

భీమవరం: జిల్లాలో రొయ్యల రైతులకు మంచిరోజులు వచ్చాయి. రొయ్యల ధరలు మీసం మెలేస్తున్నాయి. నెల రోజులుగా ధరలు పెరుగుదలతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇబ్బడి ముబ్బడిగా పెరిగిన రొయ్యల సాగు విస్తీర్ణం, తెగుళ్ల దాడి, మే నెల నుంచి పడిపోయిన ధరలతో దిగాలు పడిన రైతులు ప్రస్తుత ధరలతో ఊరట చెందుతున్నారు. ప్రస్తుతం 25 కౌంట్ కిలో రొయ్యలు రూ.540, 30 కౌంట్ రూ.450, 100 కౌంట్ రూ.250 పలుకుతోంది. ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నా రైతులు వద్ద సరుకు అంతంత మాత్రంగానే ఉందని తెలిసింది. ఇప్పటిధరలతో మరింత వేగంగా సాగుకు ఉపక్రమించాలని రైతులు భావిస్తున్నారు.

జిల్లాలో 2.50 లక్షల ఎకరాల్లో..

జిల్లాలో సుమారు 2.50 లక్షల ఎకరాల్లో ఆక్వా సాగు చేస్తుండగా దాదాపు 50 వేల ఎకరాలకు పైగా రొయ్యలు సాగు చేస్తున్నట్టు అంచనా. ఏడాది మొదట్లో రొయ్యల ధరలు ఆశాజనకంగా ఉండటంతో చాలా మంది డెల్టాలోని మూడు పంటలు పండే సారవంతమైన భూములను సైతం రొయ్యల చెరువులుగా మార్చేశారు. చెరువుల తవ్వకంపై ఆంక్షలున్నా కొందరు రెవెన్యూ, వ్యవసాయ శాఖ, మత్స్యశాఖ అధికారులకు పెద్దమొత్తంలో ముడుపులు ముట్టచెప్పి ప్రసన్నం చేసుకుని మరీ చెరువులు తవ్వినట్టు తెలుస్తోంది. ఇలా ఈ ఏడాది వేసవిలో భీమవరం, పాలకొల్లు, ఉండి, ఆచంట, ఉంగుటూరు, తణుకు తదితర అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో సుమారు 10 వేల ఎకరాలకు పైగా చెరువులు తవ్వినట్టు అంచనా.

రొయ్యల ధరలు ఇలా..

కౌంట్	కిలో ధర
25	రూ.540
30	రూ.450
40	రూ.420
60	రూ.340
70	రూ.320
80	రూ.300
90	రూ.270
100	రూ.250

తెగుళ్ల దాడి

గతంలో టైగర్ రకం రొయ్యలు సాగు చేసిన రైతులు తెగుళ్ల బారిన పడుతుండటంతో వనామీ సాగు చేపట్టారు. మంచి లాభాలు ఆర్జించిన రైతులు ఎక్కువ విస్తీర్ణంలో రొయ్యల సాగు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది మేలో వనామీ రొయ్యలు సైతం వైరస్, వైట్‌స్పాట్ తెగుళ్ల సోకి చనిపోవడంతో తీవ్రంగా నష్టపోయారు. సీడ్ వేసిన నెలలోపు రొయ్యల పిల్లలు మృత్యువాతపడటంతో పెట్టుబడులు సైతం దక్కక నష్టపోయారు. తెగుళ్ల కారణంగా పట్టుబడులు పెరిగిపోవడంతో రొయ్యల కొనుగోలుదారులు సిండికేటుగా మారి ధరలను మరింత తగ్గించి వేశారు. వాతావరణం అనుకూలించకపోవడం, తెగుళ్ల కారణంగా పలువురు రైతులు తిరిగి సీడ్ వేయకుండా చెరువులను ఖాళీగానే ఉంచేశారు. ప్రస్తుతం రొయ్యల పట్టుబడులు అంతంతమాత్రంగానే ఉండటంతో మరింత ధర పలుకుతోంది. అక్కడక్కడా కొందరు రైతులు అత్యంత జాగ్రత్తగా పెంచి, పోషించిన రొయ్యలను ప్రస్తుతం పట్టుబడులు పడుతుంటే వ్యాపారులు హెచ్చుధరలకు కొనుగోలు చేస్తున్నారు. ఈ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు.

ఆర్టీసీ కార్గో పార్శిల్ సేవలు ప్రారంభం



మాట్లాడుతున్న ఆర్టీసీ ఆర్‌ఎం ధనుంజయరావు

ఏలూరు (ఆర్ఆర్ పేట) : రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నూతనంగా ప్రారంభించిన కార్గో పార్శిల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఎస్.ధనుంజయరావు కోరారు. ఆదివారం స్థానిక కొత్త బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్గో పార్శిల్ సేవలను ఆర్టీసీ ఈడీ (సీఅండ్‌పీ) శశిధర్ ప్రారంభించారు. భవిష్యత్‌లో కార్గో సేవలను మరింత విస్తరించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేస్తున్నామని చెప్పారు.నిరుద్యోగులు తమను సంప్రదిస్తే వారు కోరిన చోట అధికారికంగా రవాణా వస్తువులు సేకరించేందుకు అనుమతులు ఇస్తామని, ఇందుకు కమీషన్ చెల్లిస్తామన్నారు. సీఎంఈ ఎం.నాగేశ్వరరావు, ఏలూరు డిపో మేనేజర్ ఎ.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

గొలుసు దొంగలు అరెస్ట్

తాడేపల్లిగూడెం రూరల్ : వేర్వేరు చోట్ల గొలుసు దొంగతనాలకు పాల్పడిన నలుగురిని అరెస్టు చేసినట్టు తాడేపల్లిగూడెం పట్టణ సీఐ ఎంఆర్ఎల్ ఎస్ఎస్ మూర్తి తెలిపారు. పెంటపాడు పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ తాడేపల్లిగూడెం, కె.పెంటపాడులో చైన్ స్నాచింగ్ కేసులకు సంబంధించి నిఘా పెట్టామన్నారు. పెంటపాడు మండలం అలంపురం ఆంజనేయస్వామి సెంటర్‌లో వాహనాలు తనిఖీ చేస్తుండగా నిందితులు తమరన అశోక్‌కుమార్ (నడికుదురు), నెల్లూరి నాగకిషోర్ (ఆకివీడు), పొనమండి విజయ్‌బాబు (ఆకివీడు), నమ్మి కేశవ వరప్రసాద్ (ఆకివీడు) రెండు బైక్‌లపై తప్పించుకునే ప్రయత్నం చేయగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. నిందితులను విచారించగా చైన్ స్నాచింగ్‌లకు పాల్పడినట్టు తేలడంతో అరెస్ట్ చేశామని తెలిపారు. రెండు బైక్‌లు, బంగారు సూత్రాల తాడు (నాలుగు కాసులు), నానుతాడు (మూడున్నర కాసులు), నల్లపూసల తాడు (రెండున్నర కాసులు) స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. పెంటపాడు, తాడేపల్లిగూడెం ఎస్సైలు సుబ్రహ్మణ్యం, బాదం శ్రీనివాస్, సిబ్బందిని అభినందించారు.

ఓపెన్ వర్సిటీ డిగ్రీ ప్రవేశాలకు ఆహ్వానం

భీమవరం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ బీఏ, బీకాం, బీఎస్సీ డిగ్రీల్లో ప్రవేశానికి వచ్చేనెల 7 వరకూ ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని భీమవరం డీఎన్నార్ కళాశాల ప్రిన్సిపల్ పి.రామకృష్ణంరాజు ఆదివారం ప్రకటనలో తెలిపారు. డిగ్రీలో చేరే విద్యార్థులు ఇంటర్, ఐటీఐ, డిప్లమో, అర్హత పరీక్షకు 2013 నుంచి 2016 వరకూ పాసైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ ద్వితీయ, తృతీయ సంవత్సరాల్లో చేరే విద్యార్థులు అడ్మిషన్ కోసం వచ్చే నెల 7లోపు ఫీజు చెల్లించాలని తెలిపారు. వివరాలకు స్టడీ సెంటర్ కో–ఆర్డినేటర్ డాక్టర్ జి.డేవిడ్ లివింగ్‌స్టన్ సెల్ 73829 29645 నంబర్‌లో సంప్రదించాలని రామకృష్ణంరాజు సూచించారు.

వీఆర్ఏ సంఘ కార్యవర్గం ఎన్నిక

ఏలూరు రూరల్: జిల్లా విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్స్ అసోసియేషన్ (ఏపీ వీఆర్ఏ) నూతన అధ్యక్షుడిగా నంబూరి జోషి, జనరల్ సెక్రటరీగా బి.కెనడీప్రసాద్ ఎన్నికయ్యారు. ఆదివారం ఏలూరు రెవెన్యూ భవన్‌లో అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగీవ్రంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కాటంనేని నరసింహ, నారా తారకేష్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఎం.భువన, అసోసియేట్ అధ్యక్షుడిగా వి.సోమశేఖర్, జాయింట్ సెక్రటరీలుగా కె.ప్రసాద్, ఎ.నరసింహ, కోశాధికారిగా ఎస్‌కే అక్బర్ ఎన్నికయ్యారు. వీరితో పాటు సహాయ కార్యదర్శులుగా వై.రమేష్, పి.అంబేడ్కర్, వైవీ సుబ్బారావు, పి.రాంబాబు, భుజంగం, బాలే మోహన్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. సమావేశానికి రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ సంఘ కార్యదర్శి దండు నరసింహరాజు, జిల్లా కోశాధికారి ప్రమోద్, వీఆర్ఏ సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.రాంబాబు హాజరయ్యారు.

టీడీపీ ఆగడాలపై న్యాయపోరాటం

- కోమటిలంకలో చెరువుల తవ్వకంపై ఫిర్యాదు
- లోక్ అదాలత్‌లో కోమటిలంక వాసుల పిటీషన్
- కలెక్టర్‌తో సహా పలువురు జిల్లా అధికారులు ప్రతివాదులు



కోమటిలంకలో టీడీపీ నాయకులు తవ్వుతున్న చెరువు (ఫైల్)

ఏలూరు రూరల్:

ఏలూరు మండలం కోమటిలంక వాసులు న్యాయపోరాటం మొదలుపెట్టారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని టీడీపీ నాయకులు కొల్లేరులో చేపట్టిన అక్రమ చెరువుల తవ్వకాలను అడ్డుకునేందుకు లోక్ అదాలత్ తలుపు తట్టారు. గ్రామానికి చెందిన జైభీమ్ సంక్షేమ సంఘం సభ్యులు ఈనెల 21న లోక్ అదాలత్‌లో పిటీషన్ వేశారు. కలెక్టర్ భాస్కర్‌తో పాటు ఏలూరు ఆర్డీఓ జి.చక్రధరరావు, ఏలూరు తహసీల్దార్ కేవీ చంద్రశేఖర్‌తో పాటు అటవీ, మైన్స్, ఫిషరీస్, విజిలెన్స్ జిల్లా అధికారులను సైతం ప్రతివాదులుగా పేర్కొన్నారు. ఏలూరు మండల టీడీపీ అధ్యక్షుడు నేతల రవి, టీడీపీ మాజీ జెడ్పీటీసీ సభ్యుడు గుత్తా కాశీబాబు, శ్రీపర్రు టీడీపీ నాయకుడు సైదు గోవర్ధన్ అక్రమ చెరువుల తవ్వకాలకు సూత్రధారులని వివరించారు. నిబంధనలు ఉల్లంఘించి అడ్డగోలుగా తమ భూముల్లో చెరువులు తవ్వుతున్నారని న్యాయమూర్తి కె.శైలజ వద్ద ఆవేదన వెళ్లగక్కారు. ఇదేమని ప్రశ్నిస్తే తప్పుడు పోలీసు కేసులు బనాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు

కోమటిలంక పరిధిలో సుమారు 1,000 ఎకరాల రెవెన్యూ పోరంబోకు భూమి ఉంది. ఎన్నో ఏళ్లుగా గ్రామస్తులు ఈ భూమిలో చేపల సాగు చేసుకుని జీవిస్తూ పట్టాలు మంజూరు చేయాలని కోరుతున్నారు. ఈ క్రమంలో టీడీపీ నాయకులు రంగప్రవేశం చేసి పట్టాలు ఇప్పిస్తామని నమ్మించారు. దీనికి బదులుగా గతంలో గ్రామస్తులు సాగుచేసిన సర్వే నంబర్ 16 నుంచి 30 వరకూ ఉన్న సుమారు 36 ఎకరాల గ్రామంలోని రెవెన్యూ భూమిని తమకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందుకు సర్పంచ్, ఎంపీటీసీతో పాటు పలువురిని ఒప్పించారు. దీనిని భూమిలేని జై భీమ్ దళిత సంఘం సభ్యులు వ్యతిరేకించారు. ఇవేమీ పట్టించుకోని టీడీపీ నాయకులు యథేచ్ఛగా చెరువు తవ్వకాలు మొదలుపెట్టారు. అడ్డుపడ్డ సభ్యులపై టీడీపీ నాయకులు పోలీసు కేసులు పెట్టించారు. గత్యంతరం లేక సంఘం సభ్యులు రెవెన్యూ, పోలీసు, అటవీ అధికారులతో పాటు కలెక్టర్ భాస్కర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ రెవెన్యూ భూమిలో తవ్వకాలు అడ్డుకోవాలంటూ ఆదేశించారు. అయినా పనులు సాగిపోయాయి. కొద్దిరోజుల్లో చెరువులో నీరుపెట్టి చేపల సాగు ప్రారంభించనున్నారు. దీంతో దళితులు లోక్ అదాలత్‌ను ఆశ్రయించారు.

పట్టాలు ఇప్పిస్తామన్నారు



ఎంతోకాలంగా చేపల సాగు చేసుకుని బతుకుతున్నాం. మా భూములకు పట్టాలు ఇప్పిస్తామని నాయకులు చెప్పారు. దీనికి బదులుగా భూమి తీసుకున్నారు. ఇప్పటివరకూ పట్టాలు ఇప్పించలేదు సరికదా పేదలకు చెందిన భూమి తీసుకున్నారు. దీనిని మేం వ్యతిరేకిస్తున్నాం.

– తెనాలి దానియేలు, సంఘం సభ్యుడు

టీడీపీ నాయకుల కుట్ర



టీడీపీ నాయకులు పేదలను మోసం చేసి భూమి కాజేశారు. ప్రశ్నించిన వారిపై దాడులు చేశారు. పోలీసు కేసులు బనాయించారు. రెవెన్యూ, అటవీ, పోలీసు శాఖ అధికారులతో పాటు చివరగా జిల్లా కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేశాం. అందరూ న్యాయం మా పక్షాన్నే ఉందన్నారు. చర్యలు మాత్రం తీసుకోలేదు. అందుకే లోక్ అదాలత్ ఆశ్రయించాం.

– మద్దుల రత్నయ్య, జైభీమ్ సంఘం అధ్యక్షుడు



నిమజ్జనోత్సాహం

గణపతి నవరాత్రుల్లో భాగంగా ఆదివారం మూడో రోజు కావడంతో జిల్లాలోని పలు ప్రాంతాల్లో నిమజ్జనోత్సవాలు ఘనంగా జరిగాయి. దేవతామూర్తుల వేషధారణలు, మేళతాళాలు, కోయ డాన్సులు, బాణసంచా కాల్పులతో భారీ ఊరేగింపులు నిర్వహించి వినాయక ప్రతిమలను నిమజ్జనం చేశారు. చాగల్లు సహా వివిధ చోట్ల ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణలు చూపరులను అమితంగా ఆకట్టుకుంటున్నాయి.

వీరవాసరంలో వినాయక విగ్రహం ఊరేగింపు



జంగారెడ్డిగూడెం వద్ద ఎర్రకాలువ జలాశయంలో గణేశుడి నిమజ్జనం



నిడమర్రులో రథంపై లంబోదరుని ఊరేగింపు



ప్రత్తిపాడు ఏటీఎం సెంటర్ వద్ద గణనాథుడికి పూజలు



వడలిలో గణేష్ నిమజ్జనోత్సవంలో సంప్రదాయ గిరిజన నృత్యాలు



మహదేవపట్నంలో వినాయక నిమజ్జనోత్సవంలో కాళికాదేవి వేషధారణలో కళాకారులు



చాగల్లు, నెలటూరు వర్తక సంఘం వారు ఏర్పాటు చేసిన స్వాగత ద్వారం

గీత రచయితగా రాణిస్తున్న ఏలూరు కుర్రాడు



అర్జున్‌రెడ్డి చిత్ర హీరో విజయ్ దేవరకొండతో గోసాల రాంబాబు

ఏలూరు (సెంట్రల్) :

ఏలూరుకు చెందిన ఓ యువకుడు చిత్ర పరిశ్రమలో గీత రచయితగా రాణిస్తున్నాడు. ఇటీవల విడుదలైన అర్జున్‌రెడ్డి చిత్రంలో మూడు పాటలను రాశారు. కృష్ణా జిల్లా మునునూరు మండలం వేల్పుచర్ల గ్రామంలో జన్మించిన గోసాల రాంబాబు చదువు రీత్యా ఏలూరులో స్థిరపడ్డాడు. స్థానిక సీఆర్ రెడ్డి కాలేజీలో ఇంజినీరింగ్ పూర్తి చేశారు. 2007లో తల్లిదండ్రులు, కొంతమంది మిత్రుల ప్రోత్సాహంతో చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టారు. చిన్న చిత్రాలకు గీత రచయితగా కెరీర్‌ను ప్రారంభించారు.

'వియ్యాల వారి కయ్యాలు'తో ప్రారంభం

రాంబాబు ఉదయకిరణ్, శ్రీహరిలు నటించిన ' వియ్యాలవారి కయ్యాలు'తో గీత రచయితగా తన ప్రస్తానం ప్రారంభించారు. అనంతరం 'ఉయ్యాల జంపాల', బంది పోటు, నాని హీరోగా నటించిన మజ్ను, అనగనగా ఒక చిత్రం, నాటుకోడి, అప్పట్లో ఒకడుండేవాడు, భగభగ, జగపతిబాబు హీరోగా నటించిన పటేల్ సర్ వంటి చిత్రాలకు గీత రచయితగా వ్యవహరించారు. తాజాగా విడుదల 'అర్జున్ రెడ్డి' చిత్రంతో చిత్ర పరిశ్రమలో మంచి పేరు తెచ్చుకున్నారు. అర్జున్‌రెడ్డి చిత్రంలోని బ్రేకప్ సాంగ్ ' తెలిసేనే నా నువ్వు కాదని', క్లైమాక్స్‌లో 'ఊపిరి ఆగుతుందే' అనే సాంగ్‌లతో ప్రేక్షకుల హృదయాలను దోచుకున్నారనే చెప్పాలి.

అర్జున్‌రెడ్డి చిత్రంతో మంచిపేరు



తల్లిదండ్రులు, కొంతమంది స్నేహితుల సహకారంతో పదేళ్ల క్రితం చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టాను. అర్జున్‌రెడ్డి చిత్రంతో చిత్ర పరిశ్రమలో మంచి పేరును తెచ్చుకున్నాను. చిత్ర పరిశ్రమల్లో ఏలూరును ఓ సెంటిమెంట్‌గా ఇక్కడ చిత్రాలు హిట్ టాక్ వస్తే తెలుగు రాష్ట్రాల్లోనూ విజయోత్సవం జరిగినట్టు భావిస్తారు. చిత్ర పరిశ్రమలో గీత రచయితగా వ్యవహరిస్తూ ఏలూరు యువకుడిగా ఎంతో గర్విస్తున్నాను. త్వరలో మరో ఐదు సినిమాలకు పాటలను అందిస్తున్నాను.

– గోసాల రాంబాబు, గీత రచయిత



దేవరపల్లి :
దేవరపల్లి క్రీడాకారు
లకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. రాష్ట్ర, జాతీయ
నిర్వహించే వివిధ క్రీడల పోటీల్లో స్థానిక విద్యార్థు
పడి విజయ కేతనం ఎగురవేస్తున్నారు. దాదాపు 1
త్సరాలుగా ఇక్కడి విద్యార్థులు రాణిస్తుండటం గ
వ్యాయామ ఉపాధ్యాయుడు పేరం రవీంద్రనాథ్ క్ర

రైల్వేలో ఉద్యోగం సాధిస్తా

రైల్వేశాఖలో ఉద్యోగం సంపాదించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాను. రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని విజయం సాధించాను. 2010 నుంచి హైస్కూల్ స్థాయిలో క్రీడల్లో రాణిస్తున్నాను.

– ఎం.హరికృష్ణ, టేబుల్ టెన్నిస్

జాతీయ పోటీల్లో పాల్గొన్నా

సపక్‌తక్రాకు మెడిసిన్‌లో స్పోర్ట్స్ కోటా ఉండ
సపక్‌తక్రా ఆడాలంటే మంచి ఫిట్‌నెస్ ఉండ
మూడు రాష్ట్రస్థాయి, ఒక జాతీయస్థాయి పోట
ల్లో పాల్గొని రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానం సాధించాను.

– ఎంవీవీఎన్ సాయి, స

రాష్ట్ర జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిం

జాతీయస్థాయి మహిళా క్రికెట్ పోటీల్లో అనే
విజయాలను సాధించాను. 15 రాష్ట్రస్థాయి, మూడు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నా. ఆంధ్రప్రదేశ్ జట్టుకు కెప్టెన్‌గా సారథ్యం వహించాను. అనేక విజయాలు సాధించాం.

– ఈలపోలు తే

క్రీడాకారులకు c/o దేవరపల్లి

క్రీడాకారుల కార్ఖానాగా దేవరపల్లి గుర్తింపు పొందుతోంది. వివిధ క్రీడల్లో ఇక్కడి క్రీడాకారులు జాతీయ, రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధిస్తూ తమ సత్తా చాటుతున్నారు. దాదాపు 300 మంది క్రీడాకారులు ఇక్కడ శిక్షణ పొంది రాణిస్తున్నారు. కొన్నాళ్లుగా రాష్ట్ర, జాతీయస్థాయిలో జరిగిన ఏ టోర్నీలో చూసినా దేవరపల్లి క్రీడాకారులే విజయకేతనం సాధించడం జిల్లాకు గర్వకారణం.

- క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులు
- జాతీయస్థాయిలో పతకాల వెల్లువ
- వివిధ క్రీడల్లో 300 మంది ప్రాతినిధ్యం
- విద్యార్థులను ప్రోత్సహిస్తున్న భూపతిరాజు విద్యాసంస్థ



లను బాగా ప్రోత్సహించి వారికి అత్యుత్తమ స్థాయిలో శిక్షణ అందించారు.

జాతీయస్థాయిలో సుమారు 300 మంది క్రీడాకారులను తయారు చేశారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, మహిళా క్రికెట్, సపక్‌తక్రా వంటి క్రీడల్లో విద్యార్థులు శిక్షణ పొంది అనేక విజయాలను కైవసం చేసుకున్నారు.

రాష్ట్ర జట్టులో క్రీడాకారులు

జాతీయక్రీడల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు దేవరపల్లి క్రీడాకారులు సారథ్యం వహించి విజయాలను కైవసం చేసుకున్నారు. దేవరపల్లిలోని భూపతిరాజు విద్యాసంస్థలోని బీహెచ్ఎస్సార్ వీఎల్ఎం డిగ్రీ, పీజీ కళాశాల, ఆనంద్ ఎడ్యుకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇటీవల బాగా రాణిస్తున్నారు. ఆ విద్యాసంస్థల యాజమాన్యం ప్రోత్సాహంతో విద్యార్థులు అనేక విజయాలను సాధిస్తున్నారు. ఈ విద్యాసంస్థలో ప్రస్తుతం దాదాపు 147 మంది క్రీడాకారులు ఉన్నారు. అండర్–16, 17, 19 విభాగాల్లో వివిధ క్రీడల్లో రాష్ట్ర, జాతీయ క్రీడల్లో పాల్గొని బంగారు, రజిత, కాంస్య పతకాలను సాధించారు. ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, మహిళా క్రికెట్, వాలీబాల్, సపక్‌తక్రా ఆటల్లో విద్యార్థులు పాల్గొంటున్నారు. 110 మంది రాష్ట్ర స్థాయి, 37 మంది జాతీయస్థాయి క్రీడాకారులు విద్యాసంస్థలో ఉన్నారు. ఈ ఏడాది విద్యాసంస్థ నుంచి 34 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ప్రతిరోజు ఉదయం 6 నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 3.30 నుంచి రాత్రి 7 గంటల వరకు క్రీడాకారులకు పీడీ ప్రసాద్ శిక్షణ ఇస్తున్నారు. గతేడాది 67 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి, 32 మంది విద్యార్థులు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని అనేక పతకాలను సాధించారు. విద్యాసంస్థ ఛైర్మన్ డి.సువర్ణరాజు సహకారంతో విద్యార్థులు విజయాలను సాధిస్తూ ముందుకు సాగుతున్నారు. 16 రకాల క్రీడల్లో 147 మంది విద్యార్థులు ప్రతిభ చూపుతున్నారు. జాతీయస్థాయిలో ఎనిమిది బంగారు, 12 వెండి పతకాలను సాధించారు.



దేవరపల్లి క్రీడా ప్రాంగణంలో మహిళా క్రికెట్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థినులు



దేవరపల్లిలో నిర్వహించిన యూనివర్సిటీ, జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో ఆడుతున్న విద్యార్థులు

చదువులోనూ టాపర్లే

క్రీడల్లోనే కాకుండా చదువులోనూ విద్యార్థులు టాపర్లుగా నిలుస్తున్నారు. టేబుల్ టెన్నిస్ క్రీడాకారుడు ఎం.చంటిబాబు టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అకాడమిలో కోచ్‌గా పనిచేస్తుండగా, శ్రీనివాస్ రైల్వే టీమ్‌లో కోచ్‌గా ఉద్యోగం సంపాదించారు. ఇక్కడి క్రీడాకారులంతా పేద కుటుంబాలకు చెందిన వారే. కూలీ కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ విజయాలు సాధిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. మారుమూల గ్రామాలకు చెందిన విద్యార్థులు జాతీయస్థాయి క్రీడాకారులుగా ఎంపికకావడం గర్వకారణంగా చెప్పవచ్చు.







ప్రభుత్వ సహకారం లేదు



సపక్‌తక్ర ఆటకు ప్రభుత్వ సహకారం లేదు. కనీసం ప్రయాణ ఖర్చులు కూడా ఇవ్వడం లేదు. మూడు రాష్టస్థాయి, ఒక జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ప్రథమ, ద్వితీయస్థానాలు సాధించాను.

– కె.నాగశివ, సపక్‌తక్రా క్రీడాకారుడు

కూలి కుటుంబం నుంచి వచ్చాను



కూలీ కుటుంబం నుంచి వచ్చాను. తండ్రి లేకపోయినా నా తల్లి కూలీ చేసి ప్రోత్సహిస్తోంది. టేబుల్ టెన్నిస్‌లో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని అనేక పతకాలను సాధించాను. కళాశాలలో ప్రోత్సహిస్తున్నారు.

– ఆర్.అరుణ్, టేబుల్ టెన్నిస్ క్రీడాకారుడు

రాష్ట్ర జట్టుకు గోల్‌కీపర్‌గా చేశా



ఫుట్‌బాల్‌లో హైస్కూల్ స్థాయి నుంచి రాణిస్తున్నాను. పది రాష్ట్రస్థాయి, మూడు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలు సాధించాను. రాష్ట్ర జట్టుకు గోల్ కీపర్‌గా పనిచేశాను.

– పి.పద్మజ, ఫుట్‌బాల్ క్రీడాకారిణి

జాతీయస్థాయిలో విజయాలు



మహిళా క్రికెట్‌లో జాతీయస్థాయిలో విజయాలు సాధించాను. 12 రాష్ట్రస్థాయి పోటీలు, 3 జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటాను. రాష్ట్రస్థాయిలో తృతీయస్థానం సాధించాను.

– టి.భవాని, క్రికెట్ క్రీడాకారిణి

ఫుట్‌బాల్ పోటీల్లో విజయం



ఫుట్‌బాల్ పోటీల్లో విజయాలు సాధిస్తున్నారు. 11 రాష్ట్రస్థాయి, రెండు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని విజయాలు సాధించాను. రాష్ట్రస్థాయిలో మూడు ప్రథమస్థానాలు సాధించాను. కళాశాల సహకారం బాగుంది.

– జె.భూమిక, ఫుట్‌బాల్ క్రీడాకారిణి

క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నాం



మా కళాశాలలోని క్రీడాకారులకు ఫీజు రాయితీ ఇవ్వడం జరుగుతుంది. అత్యున్నతస్థాయిలో శిక్షణ అందిస్తూ ప్రోత్సహిస్తున్నాం. జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడలకు వెళ్లేందుకు అన్ని ఖర్చులను భరిస్తున్నాం. మరిన్ని పతకాలు సాధించేందుకు కృషి చేస్తాం.

– డి.సువర్ణరాజు, ఛైర్మన్, భూపతిరాజు విద్యాసంస్థలు, దేవరపల్లి

మినీ అకాడమీని ఏర్పాటు చేయాలి



గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడానికి ఎక్కువ మంది క్రీడాకారులు ఉన్న దేవరపల్లి భూపతిరాజు విద్యాసంస్థలో మినీ అకాడమీని ప్రభుత్వం ఏర్పాటు చేస్తే బాగుంటుంది. శాప్ ద్వారా ప్రైవేట్ విద్యాసంస్థలను గుర్తించి ప్రోత్సహిస్తే బాగుంటుంది. *– కేవీడీవీ ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్, దేవరపల్లి*



భూపతిరాజు విద్యాసంస్థ విద్యార్థులు సాధించిన బహుమతులు



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన దేవరపల్లి క్రీడాకారులు

శ్రీవారి విమానగోపురానికి రూ.లక్ష విరాళం



దేవరపల్లి : ద్వారకా తిరుమల శ్రీవారి విమానగోపుర స్వర్ణమయ పథకానికి ఒక భక్తుడు ఆదివారం లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. తాడేపల్లిగూడెంకు చెందిన మేడూరి వెంకట సీతారామ శ్రీగోపీచందన్ ఈ విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. ముందుగా దాత కుటుంబ సభ్యులతో కలసి స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఈ విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేయగా, దేవస్థానం సూపరింటెండెంట్ జగ్గారావు దాత కుటుంబానికి విరాళం బాండ్ పత్రాన్ని అందజేశారు.

గరగపర్రు బాధితులకు చెక్కుల పంపిణీ

పాలకోడేరు : గరగపర్రు గ్రామంలో సాంఘిక బహిష్కరణకు గురైన 37 మందికి రూ.లక్ష చొప్పున ఆదివారం పాలకోడేరు తహసీల్దార్ గంజి రత్నమణి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఇతరవర్గాలతో కలిసిమెలిసి ఉండాలని, ప్రభుత్వం అందచేసిన సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఉద్బోధించారు. దళితుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మొత్తం 260 చెక్కులు పంపిణీ చేశామన్నారు.

మాదిగ దరువుకు అనుమతి ఎలా ఇచ్చారు

బొంతా శ్యాం రవిప్రకాష్

గోపాలపురం : ఈ నెల 29న గోపాలపురంలో జరగబోవు మాదిగ దరువు సభకు అనుమతులు ఎలా ఇచ్చారని, జిల్లాలో సెక్షన్ 30 అమలులో ఉండగా అనుమతి ఇవ్వడం సబబుకాదని మాల మహాసభ జాతీయ కన్వీనర్ బొంతా శ్యాం రవిప్రకాష్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతనెల మాలలు రణ గర్జనకు అనుమతులు నిరాకరించిన పోలీసులు మాదిగ దరువుకు అనుమతులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. జిల్లాలో 144, పోలీస్ యాక్టు 30 అమలులో ఉందన్నారు. రిజర్వేషన్లు అమలు కావని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా కొంతమంది ఎమ్మార్పీఎస్ నాయకులు కావాలనే రెండ కులాల మధ్య చిచ్చు పెట్టి పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వానికి రెండు కులాలు.. రెండు కళ్ల వంటివని అన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ అనుమతులు ఇస్తే చూస్తు ఊరుకోమని శ్యాం హెచ్చరించారు. జిల్లా మాలమహాసభ అధ్యక్షుడు దొడ్డి వెంకటేశ్వర్లు, దాకే రామకృష్ణ, కంచుమర్తి చిన సుబ్బారావు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

భీమవరం అర్బన్ : కొమటితిప్ప నార్త్ సరిహద్దులను విభజించి నిర్మిస్తోన్న నూతన పంచాయతీ కార్యాలయాన్ని అధిక జనాభా ఉన్న వెంకటతిప్ప గ్రామంలో నిర్మించాలని మత్స్యకార కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వాటాల పెద్దిరాజు డిమాండ్ చేశారు. భీమవరంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద 16వ రోజు ఆదివారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వాటాల పెద్దిరాజు మాట్లాడుతూ గ్రామస్తులందరూ ఏకమై హైకోర్టులో కేసు వేశారని, తీర్పు వచ్చేవరకూ ఆగకుండా నిర్మాణం చేపట్టడం దారుణమని అన్నారు. అంతేకాకుండా గ్రామ సర్పంచ్‌లో పలువురు వార్డు సభ్యులు, గ్రామస్తులు రెండు వారాలుగా నిరాహార దీక్ష చేపడుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. పంచాయితీ కార్యాలయాన్ని గ్రామంలో నిర్మించే వరకూ పోరాటం చేస్తామని హెచ్చరించారు. రిలే నిరాహార దీక్షలో సర్పంచ్ ఎన్.ధర్మరాజు, సీహెచ్ ఎసయ్య, టి.సోమాలమ్మ, ఎన్.సోమరాజు, ఎన్.ముత్యాలబాబు, టి.వెంకట నారాయణ పాల్గొన్నారు.

నేటి నుంచి పండుగప్ప సాగుపై అవగాహన

నరసాపురం రూరల్ :ఆక్వారంగంలో పీతలు, పండుగప్ప చేపల సాగులో రైతులు పాటించాల్సిన పద్ధతులు, ఉత్పాదకత పెంపుపై సోమవారం నుంచి మూడు రోజుల పాటు రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు మత్స్యశాఖ సహాయ సంచాలకుడు రమణ్‌కుమార్ తెలిపారు. మండలంలోని కరింశెట్టి వారిపాలెం, పెదతోట గవర్నమెంట్ ఆస్పత్రి వద్ద ఈ సదస్సు నిర్వహిస్తామన్నారు. ఎమ్‌పీడీఏ వారి సౌజన్యంతో నిర్వహించే ఈ సదస్సులో పండుగప్ప, పీతల సాగులో రైతులు ఆచరించాల్సిన పద్ధతులు తదితర వాటిపై అవగాహన కల్పిస్తామన్నారు. సదస్సులో రైతులు పాల్గొనాలని కోరారు.

మెట్టనింట జలకళ

- నిండుకుండల్లా జలశయాలు, చెరువులు
- విస్తారంగా వర్షాలతో అధికారులు అప్రమత్తం

చింతలపూడి :

మెట్ట ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో రైతుల మోముల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ ఏడాది ఇక సాగు నీటి కష్టాలు గట్టెక్కినట్టేనని భావిస్తున్నారు. చెరువుల్లోకి భారీగా నీరు చేరి జలకళతో ఉట్టి పడుతున్నాయి. జిల్లాలోని మధ్య తరహా ప్రాజెక్టుల్లో ఒకటైన తమ్మిలేరు జలాశయంలో జలకళ ఉట్టిపడుతోంది. పది రోజులుగా కురుస్తోన్న వర్షాలకు తమ్మిలేరుకు వరద నీరు వచ్చి చేరుతోంది. తమ్మిలేరు ప్రాజెక్టులో ప్రస్తుతం 340 అడుగుల నీరు నిల్వ ఉన్నట్టు అధికారులు తెలిపారు. అల్పపీడన ప్రభావంతో మరో రెండు, మూడు రోజులు వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ ప్రకటించడంతో ప్రాజెక్టు నీటి మట్టం గరిష్టస్థాయికి పెరిగే అవకాశం ఉందని చెప్పారు. ఈ ఏడాది తమ్మిలేరు ప్రాజెక్టు కింద పశ్చిమ, కృష్ణా జిల్లాలతో కలిపి 9,169 ఎకరాల్లో రైతులు సేద్యం చేస్తున్నారు. తమ్మిలేరు ఎడమ కాలువ కింద పశ్చిమ గోదావరి జిల్లాలో 4,244 ఎకరాలు, కుడి కాలువ కింద కృష్ణా జిల్లాలో 4,925 ఎకరాలను రైతులు సాగుచేస్తున్నారు. ప్రాజెక్టు గరిష్ట నీటిమట్టం 355 అడుగులు. 348 అడుగులకు నీటిమట్టం చేరుకోగానే అధికారులు కాలువల ద్వార సాగునీరు సరఫరా చేస్తారు. ప్రాజెక్టు పూర్తిగా నిండితే పంటలకు ఇబ్బంది ఉండదని ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎర్రకాలువ జలాశయానికి జలకళ

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం మండలం కొంగువారిగూడెం కేఎం ఎర్రకాలువ జలాశయం నీటితో కళకళలాడుతోంది. ప్రస్తుతం జలాశయంలో నీటిమట్టం 80.70 మీటర్లు ఉంది. జలాశయం పూర్తి సామర్థ్యం 83.50 మీటర్లు, జలాశయం నీటి మట్టం 79 మీటర్లు దాటితే సాగునీటికి ఇబ్బంది ఉండదు. ఈ నేపథ్యంలో ఎర్రకాలువ జలాశయ ఎడమ ప్రధాన కాలువకు సాగునీటి కోసం 50 క్యూసెక్కులు, కుడి ప్రధాన కాలువకు 60 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కాగా జలాశయంలోకి 700 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. 82.50 మీటర్లు నీటి మట్టం దాటితే ప్రధాన కాలువ నుంచి గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తారు.



కొంగువారిగూడెం ఎర్రకాలువ జలాశయం

రైతులకు ఇబ్బంది ఉండదు



ఎడతెరిపి లేని వర్షాల వల్ల తమ్మిలేరు ప్రాజెక్టులోకి వరద నీరు చేరుతోంది. ఈ ఏడాది రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. వర్షాలు ఇలాగే కొనసాగితే ప్రాజెక్టులోకి మరింత నీరు చేరే అవకాశం ఉంది.

–యు.పరమానందం, ఏఈ, తమ్మిలేరు ప్రాజెక్టు, చింతలపూడి

'పాపోలు' ఫౌండేషన్ సేవలు అభినందనీయం

నిడమర్రు : పాపోలు వీరాస్వామి అప్పారావు బ్రదర్స్ ఫౌండేషన్ సేవలు అభినందనీమయని రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి కొత్తపల్లి శామ్యూల్ జవహర్ అన్నారు. ఆదివారం ఆ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2017–18 సంవత్సరానికి ఉగాది పురస్కారాల ప్రదాన కార్యక్రమాన్ని అడవికొలను నం-2 పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్ మాట్లాడుతూ మంత్రి పదవి దక్కడానికి ఉపాధ్యాయ వృత్తి నుంచి ఎమ్మెల్యేగా గెలవడమే కారణమన్నారు. ఫౌండేషన్ సభ్యులు మంత్రికి పౌరసన్మానం నిర్వహించారు.

ఉగాది పురస్కారాల అందజేత

ఉగాది పురస్కారాల్లో భాగంగా సేవారత్న అవార్డులు నిడమర్రు తహసీల్దార్ ఎం.సుందర్రాజు, తాళ్లపూడి ఎంపీడీఓ జి.జ్యోతిర్మయి, గణపవరం సీడీపీఓ కె.పద్మావతిలకు, కళారత్న అవార్డుకు గాయకులు ఎస్.కోటేశ్వరరావు(ఆకివీడు), గురుదేవోభవ పురస్కారాలతో జి.జయరాజు(ఏలూరు), కె.సుబ్బరాజు(చిననింద్రకొలను), టి.రవికుమార్ (ఉప్పులూరు), శీతాల సత్యనారాయణ(చేబ్రోలు), అడబాల అప్పారావు(నిడమర్రు), మహ్మద్ గాలిబ్(కామవరపుకోట), షేక్ గులాబీ(క్రొవ్విడి) అందించి ఉగాది నందులతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆ ఫౌండేషన్ కార్యదర్శి చించినాడ సత్యకుమార్, జెడ్పీటీసీ విప్పర్తి దివాకరరావు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి జవహర్‌ను సత్కరిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

ఇండోఫిల్ వారి నూతన పురుగు మందు ఆవిష్కరణ

తాడితోట (రాజమహేంద్రవరం సిటీ) :

ఇంప్రెషన్ పురుగు మందు వాడితే వరి పైరుకు తెగుళ్ల నుంచి మూడంచెల రక్షణ లభిస్తుందని ఇండోఫిల్ సంస్థ ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల సీనియర్ జనరల్ మేనేజర్ టి.నారాయణరెడ్డి పేర్కొన్నారు. భారతీయ బహుళజాతి సంస్థ ఇండోఫిల్ ఇండస్ట్రీస్ రూపొందించిన ఇంప్రెషన్ నూతన పురుగు మందును ఆదివారం రాజమహేంద్రవరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1962లో స్థాపించబడిన ఇండోఫిల్ ఇండస్ట్రీ లిమిటెడ్ సంస్థ పంటల రక్షణ ఉత్పత్తులను తయారు చేస్తూ అనేక దేశాలకు ఎగుమతి చేస్తోందన్నారు. ఆ సంస్థ రీజనల్ సేల్స్ మేనేజర్ ఎ.అంజిరెడ్డి మాట్లాడుతూ ఎజోల్, ట్రైజోల్ అనే రసాయనాల కలయికతో రూపొందించిన ఇంప్రెషన్ పురుగు మందు వరి రైతులకు మూడు రకాల ప్రయోజనాలు కలగజేస్తుందన్నారు. వరి పైరులో పాడ, (మాగుడు), అగ్గి తెగుళ్లను ఒకేసారి అరికడుతుందన్నారు. ప్రొడక్ట్ మేనేజర్ రాధేశ్యామ్ తన ప్రసంగంలో ఈ పురుగు మందు రాకతో తమ కంపెనీ ఉత్పత్తుల శ్రేణి మరింత బలపడిందన్నారు. కార్యక్రమంలో మరో ప్రొడక్ట్ మేనేజర్ జి.పెంచల్‌రాజు, అసిస్టెంట్ రీజనల్ సేల్స్ మేనేజర్ కె.సుధాకర రెడ్డి, ఏరియా మార్కెటింగ్ మేనేజర్ వై.శ్రీకర్‌రెడ్డి, డీలర్లు పాల్గొన్నారు.



ఇంప్రెషన్ పురుగు మందును ఆవిష్కరిస్తున్న ఇండోఫిల్ సంస్థ అధికారులు

రుణ మాఫీ నిధులు విడుదల చేయాలి

ఉంగుటూరు : రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో మూడో విడత రుణ మాఫీ నిధులు రూ.3,600 కోట్లు కేటాయించిన ప్రభుత్వం, ఆ నిధులను విడుదల చేయకుండా ఆలస్యం చేస్తోందని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.శ్రీనివాస్ విమర్శించారు. ఉంగుటూరులోని ప్రజా సంఘాల కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు ప్రభుత్వం అలసత్వం వల్ల రైతులు తీసుకున్న అప్పులకు వడ్డీ పెరుగుతోందన్నారు. రాష్ట్రంలో రైతులకు రూ.87,700 కోట్లు మాఫీ చేయాల్సి ఉండగా చంద్రబాబు ప్రభుత్వం రూ.24 కోట్లు మాత్రమే మాఫీ చేస్తున్నట్టు చెప్పి ఇప్పటికి రూ.11 కోట్లు మాత్రమే మాఫీ చేసిందని పేర్కొన్నారు. రెండో విడత రుణ మాఫీలో బాండ్లు అందని రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

నల్లవంకాయల ధర పైపైకి..

తాడేపల్లిగూడెం : మార్కెట్లో కిలో నల్ల వంకాయల ధర నలభై రూపాయలకు చేరింది. ఎప్పుడూ తెల్లవంకాయల కంటే తక్కువగా ఉండే నల్ల వంకాయల ధర పెరిగింది. తెల్ల వంకాయల ధర కిలో 32 రూపాయలకు చేరింది. బీర కాయలు కిలో 30 రూపాయలకు విక్రయించారు. బెండ కాయలు కిలో 24, దొండ కాయలు 24, చిక్కుడుకాయలు 80, ఆకాకర కాయలు 120, దోసకాయలు 20, గోరు చిక్కుళ్లు 40, క్యారెట్ 60, క్యాబేజీ 24 రూపాయలకు అమ్మారు. బీట్‌రూట్ 40, క్యాప్సికం 80, బీన్స్ 80, కీరా 24 రూపాయలకు విక్రయించారు. చామ దుంపలు కిలో 40, మిర్చి 40, కంద 30, పెండ్లం 30 రూపాయలకు అమ్మారు. టమాటాలు కిలో 60 రూపాయలకు దొరికాయి.

చీరల వేలం ద్వారా రూ.34,990 ఆదాయం

పెనుగొండ : స్థానిక శ్రీనగరేశ్వర మహిషాసుర మర్దిని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆదివారం చీరల వేలం పాట నిర్వహించారు. బహిరంగవేలంలో ఆలయానికి రూ.34,990 ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ తెలిపారు.

కాపుల చలో కిర్లంపూడి

- ర్యాలీని ప్రారంభించిన జిల్లా కాపునాడు అధ్యక్షుడు 'చినిమిల్లి'
- మోటారు సైకిళ్లపై భారీగా తరలివెళ్లిన కాపులు
- ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నేతల హెచ్చరిక

ఆచంట :

కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు అనుమవతి ఇవ్వాలని కోరుతూ ఆదివారం ఆచంట మండలం పెనుమంచిలి గ్రామం నుంచి మండల కాపు సంఘం ఆధ్వర్యంలో కాపులు చలో కిర్లంపూడి మోటారు సైకిల్ ర్యాలీని నిర్వహించారు. జిల్లా కాపు సంఘం అధ్యక్షుడు చినిమిల్లి వెంకట్రాయుడు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపుల ఆకలి కేకలు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినిపించేలా జిల్లాలోని ప్రతి గ్రామం, మండల కేంద్రాల నుంచి చలో కిర్లంపూడి ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీ అమలు చేయకపోతే భవిష్యత్‌లో ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. కొన్నాళ్ల నుంచి ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభంను బయటకురాకుండా నిర్బంధించడం తగదని అన్నారు. ప్రభుత్వం కాపులపై పెట్టే పోలీసు కేసులకు భయపడేది లేదని అన్నారు. ప్రతిగ్రామం నుంచి ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. అందరినీ మోసం చేసినట్టు కాపులను కూడా మోసం చేద్దామని ముఖ్యమంత్రి చూస్తున్నారని ఆయన ఆటలు సాగవని రాయుడు హెచ్చరించారు. త్వరలో జిల్లా వ్యాప్తంగా సదస్సులు నిర్వహించి ప్రభుత్వం కాపులపై అనుసరిస్తోన్న వైఖరిని చాటి చెప్పనున్నామని అన్నారు. ర్యాలీలో కాపు సంఘం జిల్లా నాయకుడు మాకా శ్రీనివాసు, జిల్లా కార్యవర్గ సభ్యుడు గణేశుల నాగేశ్వరరావు, నాయకులు గణేశుల పెద్దిరాజు, నిమ్మకాలయ సుబ్బయ్య, అన్నమనీడి పేర్రాజు, చామన శ్రీనివాసు, దేవిరెడ్డి రాంబాబు, జె.రామకృష్ణ, గంధం నారాయణ, బూసారపు రాంబాబు, బొమ్మిశెట్టి రామకృష్ణ, బాదరాల శివయ్యనాయుడు, నల్లమోతు సాయి తదితరులు ర్యాలీకి న్యాయకత్వం వహించారు. ఆచంట పరిసర గ్రామాల నుంచి సుమారు 100 మోటారు సైకిళ్లపై కిర్లంపూడి తరలివెళ్లారు. ర్యాలీలో ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు.



ఆచంట మండలం పెనుమంచిలి నుంచి చలో కిర్లంపూడి బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా కాపునాడు అధ్యక్షుడు చినిమిల్లి వెంకట్రాయుడు

నరసాపురంలో మానవహారం, రాస్తారోకో

నరసాపురం రూరల్ : సుమారు లక్షకు పైగా కాపులతో కిర్లంపూడి నుంచి రాజుపాలెం చేరుకున్న ముద్రగడ దీక్షను అడ్డుకోవడంపై నిరసనలు వెల్లువెత్తాయి. నరసాపురం అంబేద్కర్ సెంటర్‌లో ఆదివారం మధ్యాహ్నం కాపు నాయకులు నిరసన ప్రదర్శన చేపట్టారు. దీనిలో భాగంగా కంచం, గరిటెలతో చప్పుళ్లు చేస్తూ కొద్దిసేపు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం భారీగా మానవహారంగా ఏర్పడి రాస్తారోకో నిర్వహించారు. చంద్రబాబు ఇచ్చిన హామీని నెరవేర్చాలంటూ కాపునేత ముద్రగడ చేస్తోన్న దీక్షను అడ్డుకోవడం తగదని కాపునేతలు కోటిపల్లి సురేష్, తమ్మిశెట్టి బాబ్జి తదితరులు పేర్కొన్నారు. సుమారు రెండు కిలోమీటర్ల మేర కొనసాగిన పాదయాత్రను అడ్డుకుని వెనక్కి వెళ్లాలనడం సబబు కాదన్నారు. శాంతియుతంగా చేస్తోన్న ఉద్యమాన్ని తప్పుదారి పట్టించడానికే చంద్రబాబు ఇటువంటి చౌకబారు పనులు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కోటిపల్లి సురేష్‌కుమార్, తమ్మిశెట్టి బాబ్జి, బళ్ల వెంకటేశ్వరరావు, కారిచర్ల ఈశ్వరరావు, మేడిది రాము, పోలిశెట్టి దినిష్, అధికారి ఏసు, చెన్నా రమేష్, పోలిశెట్టి సూరిబాబు, కోటిపల్లి బ్రహ్మానందం, తోట నాని, తోట తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

తణుకులో కాపు నాయకుల అడ్డగింత

తణుకు : కిర్లంపూడి నుంచి పాదయాత్ర చేపట్టిన కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంకు మద్దతు తెలిపేందుకు బయలుదేరిన కాపు నాయకులను తణుకులో పోలీసులు అడ్డుకున్నారు. పలు వాహనాల్లో కాపు నాయకులకు వెళుతున్నారనే సమాచారంతో పట్టణ ఎస్సై డి.ఆదినారాయణ ఆధ్వర్యంలో ఉండ్రాజవరం జంక్షన్ వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సుమారు 25 మందిని అదుపులోకి తీసుకుని ఆరు వాహనాలను పట్టణ పోలీసుస్టేషన్‌కు తరలించారు.





పాదయాత్రను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ కంచాలతో నిరసన వ్యక్తం చేస్తున్న కాపు నాయకులు, తణుకులో కాపు నాయకులను అడ్డగిస్తున్న పోలీసులు

డ్వాక్రాలకు రూ.300 కోట్ల రుణాల లక్ష్యం

- త్వరలో ఏటీఎంల ద్వారా రూ.200, రూ.50 నోట్లు
- ఎస్‌బీఐ ఏజీఎం సుధాకర్

జంగారెడ్డిగూడెం :

స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా ఈ ఆర్థిక సంవత్సరంలో స్వయం సహాయక సంఘాలకు రూ.300 కోట్ల రుణాలు అందించేందుకు లక్ష్యంగా నిర్దేశించుకున్నట్టు ఎస్‌బీఐ ఏజీఎం ఈ సుధాకర్ వెల్లడించారు. ఆదివారం స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో బుట్టాయగూడెం రోడ్డులోని ఎస్‌బీఐ బ్రాంచి ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు రుణాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో మహిళా సంఘాలు రూ.200 కోట్ల వ్యాపార లావాదేవీలు నిర్వహించినట్టు చెప్పారు. ఈ ఏడాది సెప్టెంబర్ 30లోగా జిల్లాలో ఉన్న 44 బ్రాంచి కార్యాలయాల ద్వారా రూ.100 కోట్ల రుణాలను మహిళా సంఘాలకు మంజూరు చేసేందుకు నిర్దేశించుకున్నామన్నారు. దీంతో మహిళా సంఘాల రుణాల వ్యాపార లావాదేవీలు రూ.300 కోట్లకు చేరుతాయన్నారు. జిల్లాలో ప్రతి బ్రాంచి కార్యాలయం ద్వారా కనీసం రూ.రెండు కోట్లు మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చేందుకు లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు. బంగారు రుణాలపై జిల్లాలో ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే తమకు సమాచారం అందించవచ్చన్నారు. గృహ రుణాలపై 8.35 శాతం వడ్డీకే రుణాలు ఇస్తున్నామని, విద్యా రుణాలపై 11 శాతం వడ్డీపై రుణాలు ఇస్తున్నామని చెప్పారు. ఇది అన్ని బ్యాంకులతో పోల్చితే అతి తక్కువ వడ్డీ అని తెలిపారు. జిల్లాలో 89 ఏటీఎం కార్యాలయాలు ఉన్నాయని, అన్ని ఏటీఎంలలో ఇప్పుడిప్పుడే పూర్తిస్థాయిలో నగదు సమకూర్చుతున్నామన్నారు. త్వరలో కొత్త రూ.200 నోట్లు, రూ.50 నోట్లు కూడా ఏటీఎంల ద్వారా అందిస్తామన్నారు. చీఫ్ మేనేజర్ సురేష్‌కుమార్, రీజనల్ మేనేజర్ కార్యాలయ మేనేజర్ జోషి, బ్రాంచి మేనేజర్ సీతారామన్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఆదివారం 122 గ్రూపులకు సంబంధించి రూ.5 కోట్ల రుణాల మంజూరు పత్రాలను అందజేశారు.



జంగారెడ్డిగూడెంలో ఎస్‌బీఐ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు రుణాలు అందజేస్తున్న ఎస్‌బీఐ ఏజీఎం సుధాకర్

మిలియన్ మార్చ్‌కు ఏపీటీఎఫ్ మద్దతు

ఏలూరు (ఆర్ఆర్ పేట) : ఏపీ సీపీఎస్ఈఏ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1వ తేదీన విజయవాడలో నిర్వహించే మిలియన్ మార్చ్‌కు ఏపీటీఎఫ్ 1938 జిల్లా శాఖ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్‌వీఎం శ్రీనివాస్, గుగ్గులోతు కృష్ణ తెలిపారు. ఆదివారం తమ మద్దతు కోరుతూ తమను కలిసిన ఏపీ సీపీఎస్ఈఏ జిల్లా అధ్యక్షుడు వీరవల్లి వెంకటేశ్వరరావు తదితరులకు ఈ విషయాన్ని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గుగ్గులోతు కృష్ణ మాట్లాడుతూ సీపీఎస్ అంతం అయ్యేవరకూ సాగే ఉద్యమ పోరాటంలో తమ సంఘం అగ్రభాగాన ఉంటుందన్నారు. ఓపీఎస్ సాధించే వరకూ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, వెంటనే ప్రభుత్వం సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు మేలు చేకూర్చే, వారు కోరుకునే పాత పింఛన్ విధానాన్నే పునరుద్ధరించాలని కోరారు.



ఏపీటీఎఫ్ 1938 నాయకులను మిలియన్‌మార్చ్‌కు మద్దతు కోరుతున్న ఏపీ సీపీఎస్ఈఏ నాయకులు

కురుమలకు రాజకీయ ప్రాధాన్యం ఇవ్వాలి

కొత్తూరు (పెదపాడు) : ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 50 లక్షల జనాభా ఉన్న కురుమలకు రాజకీయంగా తగిన ప్రాధాన్యం కల్పించాలని రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు మారెక్కగారి కృష్ణప్ప డిమాండ్ చేశారు. కురమలను బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా ఆదివారం కొత్తూరు గ్రామంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుమలను యాదవులను ఒక్కటిగానే పరిగణిస్తున్నారని, యాదవులు బీసీడి గ్రూపుకు చెందుతారని, కురమలు బీసీ బీకి చెందుతారని అన్నారు. కురుమల కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ విషయంపై సీఎం చంద్రబాబును ఇటీవల కలిసి చర్చించినట్టు చెప్పారు. రాజధానిలో కార్యాలయ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని, కురమలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, కనకదాసు జయంతిని ప్రభుత్వం తరపున నిర్వహించాలని, గొర్రెలు కాపరులైన కురుమల ప్రమాదవశాత్తూ చనిపోతే వారికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరామన్నారు. 2014 ఎన్నికల మేనిఫెస్టోలో ఎస్‌సీ జాబితాలో కురుమలను చేర్చుతామని హామీ ఇచ్చి ఇంతవరకు ఎలాంటి స్పందనలేదన్నారు. చంద్రబాబు స్పందించకపోతే రానున్న రోజుల్లో కురుమలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కురమల సభ్యత్వాల నమోదు చేపట్టామన్నారు. కురుమ సంఘం గౌరవ అధ్యక్షుడు తట్టి అర్జునరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముదుగురి సూర్యనారాయణ మాట్లాడారు. రాష్ట్ర ప్రచార కార్యదర్శి కడిమి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న కురుమల సంఘ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తట్టి అర్జునరావు తదితరులు

గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌ను వెంటనే నియమించాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట) : రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ పదవిని వెంటనే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సోమేపల్లి వెంకట సుబ్బయ్య, నాయకుడు చలపాక ప్రకాష్ ఒక ప్రకటనలో కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్న సమయంలో ఈ చైర్మన్ పదవికి గడువుకాలం ముగియడంతో నాలుగేళ్లుగా రాష్ట్ర గ్రంథాలయాల్లో రచయితల నుంచి పుస్తకాలు కొనుగోలు చేసే ప్రక్రియ నిలిచిపోయిందన్నారు. ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి రచయితలు తమ రచనలు సొంత ఖర్చులతో ప్రచురించుకునే పుస్తకాలు ప్రజలకు చేరువ కాలేక వృథాగా పడి ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చైర్మన్ పదవి భర్తీకానందున కలకత్తాలోని రాజారామ్మోహనరాయ్ లైబ్రరీ ఫౌండేషన్ నుంచి రాష్ట్ర గ్రంథాలయాలకు రావలసిన కోట్లాది రూపాయల నిధులు మురిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా గ్రంథాలయాలకు బకాయిలు ఉన్న అన్ని స్థానిక సంస్థలూ తక్షణం గ్రంథాలయాలకు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

మీ కోసం

పెనుగొండ : పెనుగొండ తహసీల్దారు కార్యాలయంలో సోమవారం మీ కోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో డీవీఎస్ పద్మిని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం అందించే మీ కోసం దరఖాస్తుల్లో దరాఖాస్తుదారులు పూర్తి చిరునామా, సెల్ నంబరు, ఆధార్ నంబరు తప్పని సరిగా అందించాలని కోరారు.

పీహెచ్‌సీ రహదారికి మోక్షం



పీహెచ్‌సీకి వెళ్లేందుకు వేసిన సీసీ రోడ్డు

ఆచంట : వల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే రహదారికి ఎట్టకేలకు మోక్షం లభించింది. చినుకు పడితే ఆసుపత్రికి వెళ్లే రోడ్డు చిత్తడిగా మారేది. దీంతో రోగులు ఆసుపత్రికి వెళ్లి రావడానికి ఇబ్బందులు పడేవారు. సర్పంచ్ బండి హైమావతి స్పందించి 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.4 లక్షలు సీసీ రోడ్డు నిర్మాణానికి మంజూరు చేయించారు. రహదారి సౌకర్యం కల్పించడంపై పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ తాళం శ్రీనివాసు పంచాయతీ పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు ఉపాధి సోపానం లబ్ధిదారుల ఎంపిక

పెనుగొండ : స్వయం ఉపాధి సోపానం ద్వారా రుణాలకు దరఖాస్తుల చేసుకొన్న పెనుగొండ, చెరుకువాడ గ్రామాలకు చెందిన వారిలో అర్హులను ఎంపిక చేయటానికి ఇంటర్వ్యూలు సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ డీవీఎస్ పద్మిని తెలిపారు. దరఖాస్తు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, తప్పనిసరిగా తీసుకుని రావాలని కోరారు. దరఖాస్తుదారుల నుంచి బయోమెట్రిక్ హాజరు తీసుకుంటామని, హాజరుకానివారి దరఖాస్తులు పరిశీలించబోమని వివరించారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



సిద్ధాంతం జెడ్పీ హైస్కూల్ 1986-90 బ్యాచ్ విద్యార్థుల సమ్మేళనం

పెనుగొండ : సిద్ధాంతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1986–90 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఎక్కడెక్కడో స్థిరపడిన పూర్వ విద్యార్థులు 27 సంవత్సరాల అనంతరం పాఠశాలలో కలిశారు. ఒక్కసారిగా కేరింతలతో ఆ ప్రాంతం నిండిపోయింది. పలకరింపులు, పులకింతలతో సందడి చేశారు. 55 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. సంక్రాంతికి మరోసారి పూర్తిస్థాయిలో హాజరు కావాలని నిర్ణయించారు. అడ్డగర్ల నర్శింహ మూర్తి, గుమ్మడి రాజబాబు, మానేపల్లి పురుషోత్తం, కాకులపాటి శ్రీను, పంజా ప్రసాద్, పప్పొప్పుల వెంకటకృష్ణ, దాశిరెడ్డి శ్రీనివాసు, కంఠంశెట్టి సుబ్రహ్మణ్యం, ఎస్‌కే షరీఫ్, చప్పా విజయలక్ష్మి, బోణం రామచంద్రరావు పాల్గొన్నారు.

పీఎంపీల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

పోడూరు : ప్రైవేట్ మెడికల్ ప్రాక్టిషనర్స్(పీఎంపీ)ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మండల పీఎంసీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.శ్రీనివాస్ అన్నారు. పెనుమదంలోని అసోసియేషన్ భవనంలో ఆదివారం కార్యవర్గ సమావేశం నిర్వహించారు.

మిన్నంటిన కాపుల నిరసన



పెనుగొండలో ఆదివారంరాత్రి కాపుల కొవ్వొత్తుల ప్రదర్శన



దొంగరావిపాలెం వద్ద జాతీయ రహదారిపై కిర్లంపూడికి ర్యాలీగా వెళుతున్న కాపులు

పెనుగొండ :

గాంధేయ మార్గంలో పాదయాత్ర ప్రారంభించిన కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభంకు పోలీసులు అడుగడుగునా అడ్డు తగులుతూ, అదుపులోకి తీసుకోవడాన్ని నిరసిస్తూ కాపుల నిరసన ప్రదర్శనలు చేశారు. ఆదివారం సాయంత్రం కాపు యువకులు ముద్రగడ పద్మనాభంకు మద్దతుగా జవ్వాది వారి వీధిలో కొవ్వొత్తుల ప్రదర్శన ప్రారంభించి గుర్రాల వారి వీధి, ప్రధాన బజారు వీధి గుండా నిర్వహించారు. ముద్రగడ పై పోలీసుల జులుం నశించాలంటూ నినాదాలు చేశారు. కాపులకు రిజర్వేషన్ కల్పిస్తామంటూ ఎన్నికల్లో హామీఇచ్చి నమ్మించిన టీడీపీ రిజర్వేషన్ ఇవ్వకుండా మోసం చేస్తోందన్నారు. హామీని అమలు పరచడంలో చంద్రబాబు తాత్సారం చేస్తున్నారన్నారు. న్యాయమైన హక్కు కోసం శాంతియుతంగా ఉద్యమం చేస్తున్న ముద్రగడను అడ్డుకోవటం దారుణమన్నారు. ముద్రగడకు హాని తలపెడితే తీవ్రపరిణామాలు తప్పవని, ఆయనకు బాసటగా నిలుస్తామని నినాదాలు చేశారు.

జాతీయ రహదారిపై బైక్ ర్యాలీ

ఆచంట, పెనుగొండ, పెనుమంట్ర, పోడూరు మండలాల్లోని కాపులు బైక్‌పై ర్యాలీగా కిర్లంపూడి తరలి వెళ్లడంతో జాతీయ రహదారి మోటారు సైకిళ్లతో నిండిపోయింది. దొంగరావిపాలెం వద్ద పోలీసులు అడ్డగించడంతో తీవ్ర వాగ్వివాదానికి దిగారు. శాంతియుతంగా వెళుతున్న వారిని అడ్డుకోవడం తగదంటూ కాపు సంఘం నాయకులు పోలీసులకు హితువు పలికారు. చివరకు పోలీసులను తప్పించుకుని కిర్లంపూడికి భారీగా తరలి వెళ్లారు.

ఘనంగా గణపతి నిమజ్జనాలు



పెనుమంట్రలో గుర్రపుబగ్గీపై నిమజ్జనానికి తరలివెళుతున్న గణేష్ విగ్రహం

పెనుగొండ : గణపతి నవరాత్రుల మూడో రోజైన ఆదివారం చవితి పందిళ్లలో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సిద్ధాంతం వరసిద్ధి వినాయకుని ఆలయంలో ఉదయం నుంచీ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అభిషేకాలు, నామార్చనలు చేశారు. చవితి పందిళ్ల వద్ద భజనలు, సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహిస్తున్నారు. పెనుగొండ గాంధీ బొమ్మల సెంటర్‌లో దంపతుల పూజలు నిర్వహించి, భజనలు చేశారు. సిద్ధాంతం తానేష్‌పాలెం కాలనీలో తీన్‌మార్, బుట్టబొమ్మల నృత్యాలతో గ్రామోత్సవం నిర్వహించారు. వడలిలో చౌదరీస్ సంఘం ఆధ్వర్యంలో నిమజ్జనోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి సాంప్రదాయ గిరిజన నృత్యాలు ఆకట్టుకున్నాయి. పెనుగొండ, మల్లప్ప దిబ్బ, వడలి, రామన్నపాలెం, సిద్ధాంతంలో పలు నిమజ్జనోత్సవ ర్యాలీలు నిర్వహించారు. తామరాడలో కాపుల సంఘాల ఆధ్వర్యంలో విఘ్నేశ్వర స్వామి ఆలయం వద్ద గణేష్ నిమజ్జనోత్సవం ఉత్సాహంగా నిర్వహించారు. అనంతరం భారీ అన్న సమారాధన చేశారు. కార్యక్రమంలో కానూరి ఏడుకొండలు, మాకినీడి మామాజీ, పినిశెట్టి ఆదినారాయణ, కానూరి నాగేశ్వరరావు, మద్దూరి శ్రీనివాస్, కట్టా గణేష్ పాల్గొన్నారు.

వశిష్ట గోదావరిలో వేడుకగా సాగిన నిమజ్జనాలు

ఆచంట : చవితి వేడుకలలో భాగంగా మూడో రోజైన ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో స్వామివార్ల ప్రతిమలు నిమజ్జనోత్సవానికి తరలివెళ్లాయి. తీన్‌మార్ డప్పు వాయిద్యాలు, యువకుల డాన్సులు, గరగనృత్యాల నడుమ ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలలో వినాయకుని ప్రతిమలను ఉంచి గ్రామోత్సవాలు నిర్వహించారు. ఆచంట పంచాయతీ చెమ్మచెరువు, కాపులవీధి, పోడూరు మండలం గుమ్మలూరు, బాలంవారిపాలెం వాసులు విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. మండలంలోని కొడమంచిలి, కరుగోరుమిల్లి, ఎ.వేమవరం, పెనుమంచిలి, భీమలాపురం తదితర గ్రామాల నుంచి ఊరేగింపుగా తీసుకువచ్చిన స్వామి విగ్రహాలను కోడేరులోని వశిష్ట గోదావరిలో నిమజ్జనం చేశారు. ఆయా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పెనుమంట్ర మండలంలో..

పెనుమంట్ర : వినాయకచవితి వేడుకలు మండలంలోని ఆయా గ్రామాల్లో ఘనంగా జరుపుతున్నారు. ఆదివారం పలు గ్రామాల్లోని స్వామివారి ప్రతిమలను నిమజ్జనం చేసే కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. పెనుమంట్ర, మార్టేరు, జుత్తిగ, మల్లిపూడి, నత్తా రామేశ్వరం, నెలమూరు తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలను నిమజ్జనం చేశారు. మార్టేరులో ఏర్పాటు చేసిన బ్రహ్మ, విష్ణు, శివపార్వతుల సమేత వినాయక స్వామి విగ్రహం భక్తులకు విశేషంగా ఆకట్టుకుంటోంది.



పెనుగొండ మండలం తానేష్ పాలెం కాలనీ వాసుల గణేష్ నిమజ్జనోత్సవ సందడి



నిమజ్జనానికి తరలివెళుతున్న గుమ్మలూరుకు చెందిన వినాయకుని ప్రతిమ

వెండితెర



ఆచంట

కల్యాణచక్రవర్తి	: జయజానకి నాయక
పెనుగొండ	
మినర్వా	: నేనే రాజు నేనే మంత్రి
వల్లూరు	
విజయకృష్ణ	: వివేకం, ఆనందో బ్రహ్మ
పాలకొల్లు	
గీతా అన్నపూర్ణ	: నేనే రాజు నేనే మంత్రి
మారుతి	: లై
దాసరి మినీ	: దువ్వాడ జగన్నాధం
శ్రీనివాస డీలక్స్	: జయ జానకి నాయక
శ్రీనివాస మినీ	: నిన్ను కోరి
శ్రీనివాస డీటీఎస్	: గ్రీన్‌కార్డు
రంజని	: దర్శకుడు
తణుకు	
శ్రీలక్ష్మి	: జయ జానకి నాయక
మినీ లక్ష్మి	: లై
నరేంద్ర	: నేనేరాజు నేనే మంత్రి
మినీ నరేంద్ర	: శమంతకమణి
వెంకటేశ్వర	: ఆనందో బ్రహ్మ
ప్రత్యూష	: ఫిదా, దర్శకుడు
శ్రీ చిత్ర	: అనబెల్

భూమధ్యరేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు

మాదిరి ప్రశ్నలు

1. న్యూమూర్ దీవులు ఏ ప్రాంతంలో ఉన్నాయి?
   1) మన్నార్ సింధుశాఖ
   2) చిలకా సరస్సు
   3) గంగా–బ్రహ్మపుత్ర డెల్టా
   4) గోదావరి డెల్టా
2. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
   1) ఫిరం దీవులు – కథియవార్ తీరం
   2) నౌరా దీవులు – కచ్ తీరం
   3) ఆలియా బెట్ దీవులు – నర్మద, తపతి ముఖద్వారం
   4) ఎలిఫెంటా – కొచ్చిన్ తీరం
3. 'బాలాసోర్' దీవి ఏ ప్రాంతంలో ఉంది?
   1) చిలక సరస్సు 2) కొల్లేరు సరస్సు
   3) పులికాట్ సరస్సు
   4) మన్నార్ సింధుశాఖ
4. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
   i) వైఫిన్ a) మన్నార్ సింధుశాఖ
   ii) సాగర్ b) కథియవార్ తీరం
   iii) పాంబన్ c) కొచ్చిన్ తీరం
   iv) బైసాలా d) గంగాడెల్టా
   1) i-b, ii-c, iii-d, iv-a
   2) i-c, ii-d, iii-a, iv-b
   3) i-b, ii-d, iii-a, iv-c
   4) i-c, ii-a, iii-d, iv-b
5. 'అబ్దుల్ కలాం దీవి' ఏ రాష్ట్రంలో ఉంది?
   1) తమిళనాడు 2) కేరళ
   3) గుజరాత్ 4) ఒడిశా
6. 'కరంజ' దీవి ఏ రాష్ట్రంలో ఉంది?
   1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
   3) మహారాష్ట్ర 4) కర్ణాటక
7. కింది వాటిలో సరికానిది ఏది?
   1) వైడా, డయ్యు దీవులు కచ్ తీరంలో ఉన్నాయి
   2) సాల్‌సెట్టి దీవులు కథియవార్ తీరంలో ఉన్నాయి
   3) సాగర్ దీవులు పశ్చిమ బెంగాల్‌లో ఉన్నాయి
   4) క్రొకడైల్ దీవులు మన్నార్ సింధు శాఖలో ఉన్నాయి
8. 8° చానల్ ఏ దీవి ద్వారా వెళుతోంది?
   1) మినికాయ్ దీవి 2) సుహేలి దీవి
   3) న్యూమూర్ దీవి 4) పాంబన్ దీవి
9. కింది వాటిలో సరికానిది ఏది?
   1) 'డంకన్ పాసేజ్' అనేది దక్షిణ అండమాన్, లిటిల్ అండమాన్ దీవుల మధ్య ఉంది
   2) సుహేలి దీవికి, మినికాయ్ దీవులకు మధ్య 9° చానల్ ఉంది
   3) కోకో దీవికి, అండమాన్ దీవులకు మధ్య 'కోకో చానల్' ఉంది
   4) అమీన్ దీవులు గుజరాత్ రాష్ట్రంలో ఉన్నాయి
10. 'మాజులీ' దీవి ఏ నది మూలంగా ఏర్పడింది?
    1) గంగా 2) కృష్ణా
    3) సింధూ 4) బ్రహ్మపుత్ర
11. 'గల్ఫ్ ఆఫ్ మన్నార్' ఎక్కడ ఉంది?
    1) గుజరాత్‌కు పశ్చిమం వైపు
    2) తమిళనాడుకు తూర్పు వైపు
    3) పశ్చిమబెంగాల్‌కు ఉత్తరం వైపు
    4) ముంబైకి దక్షిణం వైపు
12. మినికాయ్, మాల్దీవులను వేరు చేసే జల మార్గం ఏది?
    1) 9° జలమార్గం 2) 8° జలమార్గం
    3) కోకస్ జలమార్గం
    4) సెయింట్ జార్జెస్ జలమార్గం
13. మినికాయ్ దీవి ఏ ప్రాంతంలో ఉంది?
    1) అండమాన్ 2) నికోబార్
    3) లక్షదీవులు 4) మన్నార్ సింధుశాఖ
14. కింది వాటిలో భారత్, శ్రీలంక మధ్య ఉన్న ద్వీపాలు ఏవి?
    1) ఎలిఫెంటా 2) నికోబార్
    3) రామేశ్వరం 4) సాల్సెట్టి
15. కింది వాటిలో సరైంది ఏది?
    1) లక్షదీవులు 'ప్రవాళ భిత్తిక'లతో ఏర్పడ్డాయి
    2) లక్షదీవుల మొత్తం విస్తీర్ణం 32 చ.కి.మీ.
    3) లక్షదీవుల్లో అతి పెద్ద దీవి 'కచ్చల్' దీవి
    4) లక్షదీవుల్లో జనాభా లేని దీవి – పిట్లీ
16. పాంబన్ దీవి ఏ రెండు దేశాల మధ్య ఉంది?
    1) భారత్, పాకిస్తాన్
    2) భారత్, శ్రీలంక 3) భారత్, బంగ్లాదేశ్
    4) భారత్, మయన్మార్
17. 'కపిలధార' జలపాతం ఏ నదిపై ఉంది?
    1) నర్మద 2) తపతి
    3) కృష్ణా 4) ఇంద్రావతి
18. దేశంలోని జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిలో సరికానిది?
    1) పైకారా జలపాతం – కావేరి నది
    2) కుంతాల జలపాతం – కడెం నది
    3) డుడుమా జలపాతం – వంశధార నది
    4) చిత్రకూట్ జలపాతం – ఇంద్రావతి నది
19. ధువన్‌ధార జలపాతం ఏ నదిపై ఉంది?
    1) మహానది 2) కావేరి
    3) కృష్ణా 4) నర్మద
20. జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
    జలపాతం నదులు
    i) జోగ్ a) సువర్ణరేఖ
    ii) యెన్నా b) కావేరి
    iii) శివసముద్రం c) కృష్ణా
    iv) హుంద్రు d) శరావతి
    1) i-d, ii-a, iii-b, iv-c
    2) i-d, ii-c, iii-b, iv-a
    3) i-d, ii-b, iii-a, iv-c
    4) i-b, ii-a, iii-d, iv-c
21. హుంద్రు జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) మధ్యప్రదేశ్ 2) బిహార్
    3) జార్ఖండ్ 4) కర్ణాటక
22. జలపాతాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి సరికానిది ఏది?
    1) ధువన్‌ధార – మధ్యప్రదేశ్
    2) శివసముద్రం – పశ్చిమ బెంగాల్
    3) జొరసొప్పా – కర్ణాటక
    4) చిత్రకూట్ – చత్తీస్‌గఢ్
23. 'తలకోన' జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్



జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం

    3) కర్ణాటక 4) మహారాష్ట్ర
24. కపిలధార జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) పశ్చిమ బెంగాల్
    2) హిమాచల్‌ప్రదేశ్ 3) మధ్యప్రదేశ్
    4) కర్ణాటక
25. 'గహిర్మాత' బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
    1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
    3) మహారాష్ట్ర 4) కేరళ
26. కింది వాటిలో సరికానిది ఏది?
    1) మెరీనా బీచ్ – తమిళనాడు
    2) మైపాడు బీచ్ – ఆంధ్రప్రదేశ్
    3) కోవలం బీచ్ – మహారాష్ట్ర
    4) గంగాసాగర్ బీచ్ – పశ్చిమ బెంగాల్
27. దేశంలోని బీచ్‌లు, అవి ఉన్న రాష్ట్రాలను జతపరచండి.
    i) అర్జున a) కేరళ
    ii) చెరాయ్ b) గోవా
    iii) శంకరపూర్ c) గుజరాత్
    iv) గోపినాథ్ d) పశ్చిమ బెంగాల్
    1) i-c, ii-d, iii-b, iv-a
    2) i-d, ii-a, iii-b, iv-c
    3) i-c, ii-a, iii-d, iv-b
    4) i-b, ii-a, iii-d, iv-c
28. దిగా బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
    1) తమిళనాడు 2) గోవా
    3) పశ్చిమ బెంగాల్ 4) కర్ణాటక
29. 'జుహు' బీచ్ ఏ రాష్ట్రానికి చెందింది?
    1) మహారాష్ట్ర 2) గుజరాత్
    3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్
30. 'బారెన్' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
    1) అండమాన్ దీవులు
    2) నికోబార్ దీవులు
    3) లక్షదీవులు 4) మాల్దీవులు
31. 'రాస్' దీవి ఎక్కడ ఉంది?
    1) గంగా డెల్టా 2) లక్షదీవులు
    3) అండమాన్ దీవులు
    4) ముంబైకి దక్షిణంగా
32. 'వీలర్ ఐలాండ్' ఏ రాష్ట్రానికి చెందింది?
    1) తమిళనాడు 2) కేరళ
    3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్
33. కింది వాటిలో ఏ దీవులను మొదటిసారిగా సూర్యకిరణాలు తాకుతాయి?
    1) సుహేళి దీవులు 2) మినికాయ్ దీవి
    3) కమోటా దీవి 4) కచ్చల్ దీవులు
34. మహారాష్ట్రలోని తీర ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
    1) కొంకణ్‌తీరం 2) కెనరాతీరం
    3) మలబార్ తీరం
    4) కోరమాండల్ తీరం
35. కింది వాటిలో సరికాని జత ఏది?
    1) కెనరాతీరం – కర్ణాటక
    2) మలబార్ తీరం – కేరళ
    3) ఉత్కల్‌తీరం – పశ్చిమ బెంగాల్
    4) సర్కార్‌తీరం – ఆంధ్రప్రదేశ్
36. 'వంగ తీరం' అని ఏ రాష్ట్ర తీర ప్రాంతాన్ని పిలుస్తారు?
    1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
    3) గోవా 4) తమిళనాడు
37. తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్ తర్వాత అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
    1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
    3) తమిళనాడు 4) పుదుచ్చేరి
38. కింది వాటిలో సరైన జత ఏది?
    1) కళింగ తీరం – ఒడిశా
    2) కోరమాండల్ తీరం – తమిళనాడు
    3) రాణా ఆఫ్ కచ్ తీరం – గుజరాత్
    4) పైవన్నీ సరైనవే
39. 'ఉత్కళ్' తీర మైదానం అని ఏ రాష్ట్ర తీరాన్ని పిలుస్తారు?
    1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
    3) ఆంధ్రప్రదేశ్ 4) తమిళనాడు
40. దేశంలో ఎన్ని రాష్ట్రాలు తీర ప్రాంతాన్ని కలిగి ఉన్నాయి?
    1) 8 2) 9 3) 10 4) 11
41. దేశంలో అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
    1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు
    3) మహారాష్ట్ర 4) గుజరాత్
42. దేశంలో అతి తక్కువ తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
    1) కర్ణాటక 2) కేరళ
    3) గోవా 4) పశ్చిమ బెంగాల్
43. మనదేశంలో 'లాగూన్'లు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది?
    1) గుజరాత్ 2) మహారాష్ట్ర
    3) పశ్చిమ బెంగాల్ 4) కేరళ
44. 'ఆలివ్ రిడ్లే' తాబేళ్లకు ప్రసిద్ధి చెందిన చిలక సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
    1) ఒడిశా 2) తమిళనాడు
    3) కేరళ 4) గోవా
45. 'సరస్సుల నగరం' అని దేన్ని పిలుస్తారు?
    1) శ్రీనగర్ 2) ఉదయ్‌పూర్
    3) జైపూర్ 4) అజ్మీర్
46. భారతదేశంలో అతిపెద్ద మంచినీటి సరస్సు ఏది?
    1) సాంబర్ 2) దాల్
    3) లూనార్ 4) ఊలార్
47. భారత్‌లో అతి పొడవైన ఉప్పునీటి సరస్సు ఏది?
    1) సాంబార్ 2) చిలకా
    3) పులికాట్ 4) పుష్కర్
48. లక్షదీవుల్లో దక్షిణంగా ఉన్న దీవి?
    1) రాస్ 2) సుహేళి
    3) పిట్లీ 4) మినికాయ్
49. న్యూమూర్ దీవులు ఏ రెండు దేశాల మధ్య వివాదస్పదమైనవి?
    1) భారత్, మయన్మార్
    2) భారత్, మాల్దీవులు
    3) భారత్, బంగ్లాదేశ్
    4) భారత్, శ్రీలంక
50. భారతదేశ ప్రాదేశిక జలాల పరిధి ఎంత?
    1) 12 నాటికల్ మైళ్లు
    2) 120 నాటికల్ మైళ్లు
    3) 200 నాటికల్ మైళ్లు 4) 12 కి.మీ.
51. భారతదేశ దక్షిణాగ్ర ప్రాంతమైన 'పిగ్మోలియన్ పాయింట్' లేదా 'ఇందిరా పాయింట్' ఎక్కడ ఉంది?
    1) ఉత్తర అండమాన్ దీవులు
    2) లిటిల్ అండమాన్ దీవులు
    3) గ్రేట్ నికోబార్ దీవులు
    4) లక్షదీవులు
52. అండమాన్ నికోబార్ దీవుల రాజధాని 'పోర్టు బ్లెయిర్' ఏ ప్రాంతంలో ఉంది?
    1) ఉత్తర అండమాన్
    2) మధ్య అండమాన్
    3) దక్షిణ అండమాన్
    4) కార్ నికోబార్
53. భూమధ్య రేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి ఏది?
    1) గ్రేట్ నికోబార్ 2) కార్ నికోబార్
    3) దక్షిణ అండమాన్
    4) మధ్య అండమాన్
54. 'నార్కొండం' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
    1) మినికాయ్ దీవులు 2) లక్షదీవులు
    3) ఉత్తర అండమాన్ 4) గ్రేట్ నికోబార్

సమాధానాలు

1) 3	2) 4	3) 1	4) 2	5) 4
6) 3	7) 2	8) 1	9) 4	10) 4
11) 2	12) 2	13) 3	14) 3	15) 3
16) 2	17) 1	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 1	30) 1
31) 3	32) 3	33) 4	34) 1	35) 3
36) 2	37) 3	38) 4	39) 1	40) 2
41) 4	42) 3	43) 4	44) 1	45) 2
46) 4	47) 2	48) 4	49) 3	50) 1
51) 3	52) 3	53) 1	54) 3	

What price should the dealer..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.



Model Questions

Directions (Q.No.1-5): Data related to the number of visitors in two museums (A&B) during 4 day's.

Days	Museum A		Museum B	
	Number of visitors (male+female)	% of male visitors out of the number of visitors	Number of visitors (male+ female)	% of male visitors out of the number of visitors
Monday	190	30%	480	40%
Tuesday	280	40%	188	50%
Wednesday	350	60%	200	60%
Thursday	400	35%	120	75%

1. In Museum A, on Wednesday 30% of male visitors and 70% of female visitors were from school X. What was the number of visitors (male + female) in Museum A from school X on Wednesday?
a) 161 b) 183 c) 181
d) 153 e) 157

2. The number of visitors (male + female) in Museum A and B increased by 50% and 15% respectively from Thursday to Saturday. If the total number of female visitors in Museum A and B together was equal on Thursday and Saturday, what was the total number of male visitors in Museum A and B together on Saturday?
a) 458 b) 438 c) 442
d) 448 e) 452

3. In Museum B, the ratio of female visitors on Tuesday to Friday was 2:3. If female visitors constituted 50% of the number of visitors (male+female) on Friday, what was the number of visitors (male + female) to Museum B on Friday?
a) 288 b) 296 c) 294
d) 282 e) 276

4. In Museum A, what is the difference between the total number of male visitors on Monday and Tuesday together and that on Wednesday and Thursday together?
a) 183
b) 177
c) 185
d) 187
e) 181

5. What is the average number of male visitors in Museum B on Monday, Wednesday and Thursday?
a) 134 b) 188 c) 185
d) 175 e) 184

Directions (Q.No. 6-10): In each of the following questions two equations I and II are given. You have to solve both the equations and Give answer.
a) If $x > y$ b) If $x \le y$
c) If $x < y$ d) If $x \ge y$
e) $x = y$ or relationship between x and y cannot be established

6. I. $14x^2 + 29x - 18 = 0$
II. $8y^2 - 25y - 28 = 0$

7. I. $6x^2 + 23x - 35 = 0$
II. $7y^2 - 9y - 46 = 0$


8. I. $x^2 = 6889$
$y = \sqrt{7142 - 253}$

9. I. $6x - 11y = 132$
II. $8x + 9y = 34$


10. I. $6x^2 - 21x + 18 = 0$
II. $7y^2 - 46y - 21 = 0$

Directions (Q.No. 11 - 15): Study the following pie-charts carefully to answer the questions.

The following pie-charts show the regional distribution of aid from DAC member.



Year 2011



Year 2016

11. If the total aid received by all the countries in 2011 and 2016 was Rs. 740 billion and Rs. 1150 billion respectively, then which group of region show the maximum difference between 2016 and 2011?
a) South and Central Asia
b) Unspecified c) Europe
d) South of Sahara
e) Latin America and Caribbean

12. The aids received by South and Central Asia in 2011 and by South of Sahara in 2016 are Rs. 192.4 billion and Rs. 552 billion respectively. What is the difference between the total aid received by them in 2016 and that in 2011? (in Rs. billion)
a) 780 b) 820
c) 815 d) 860
e) 845

13. If Europe gets Rs. 74 billion aid in 2011, then the amount of aid received by South and Central Asia and East Asia and Pacific together is how much percentage less than that by South of Sahara and Middle East and North Africa together in the same year?
a) 31.12% b) 39.82%
c) 24.28% d) 34.28%
e) 36.78%

14. If the ratio of aids received by Unspecified region in 2011 to that in 2016 is 22 : 23 and the Unspecified regions get Rs. 264.5 billion in 2016 then what is the ratio of the aids received by Latin America and Caribbean in 2011 to that in 2016?
a) 1687 : 4025 b) 1683 : 4031
c) 4031 : 1683 d) 4025 : 1686
e) None of these

15. If Middle East and North Africa get Rs. 148 billion in 2011, then the aids received by Unspecified regions is what percent more than that received by South of Sahara?
a) 33.33% b) 23.33%
c) 16.66% d) 24.68%
e) None of these

Directions (Q.No.16-20): What value should come in place of question mark (?) in the following questions?

16. $8.6 \times 4.5 \times 30.2 = ?$
a) 1168.74 b) 1248.24
c) 1186.74 d) 1824.14
e) None of these

17. $\frac{17}{9}$ of 1638 of $\frac{19}{7}$ of $\frac{27}{13} = ?$
a) 12442 b) 18462
c) 19628 d) 17442
e) None of these

18. $25897 - 2434 + 3246 - 2642 = 7456 + ?$
a) 26421 b) 15211
c) 16611 d) 14211
e) None of these

19. $23^{2.3} \times 23^{2.6} \times 23^{475.2} = 23^{345+?}$
a) 126.1 b) 135.1
c) 145.1 d) 129.1
e) None of these

20. $7\frac{2}{3} + 8\frac{7}{9} + 2\frac{8}{9} + 4\frac{7}{12} = ?$
a) $39\frac{5}{12}$ b) $26\frac{7}{12}$ c) $23\frac{11}{12}$
d) $40\frac{7}{12}$ e) None of these

Key & Solutions

1. Number of (male + female) visitors in Museum A from School X on Wednesday
$= 350 \times \frac{60}{100} \times \frac{30}{100} + 350 \times \frac{40}{100} \times \frac{70}{100}$
$= 63 + 98 = 161$ ***Ans: a***

2. Total number of visitors in Museum A on Saturday
$= 400 \times \frac{150}{100} = 600$
Total number of visitors in Museum B on Saturday
$= 120 \times \frac{115}{100} = 138$
Now, total number of female visitors in Museum A and B together on Thursday
$= \left(400 \times \frac{65}{100} + 120 \times \frac{25}{100}\right) = 290$
$\therefore$ Total number of male visitors in Museum A and B together on Saturday = (600 + 138) – 290
= 738 – 290 = 448 ***Ans: d***

3. Number of female visitors on Friday in Museum B = 50% of
$188 \times \frac{3}{2} = \frac{1}{2} \times 188 \times \frac{3}{2} = 47 \times 3 = 141$
Number of (male + female) visitors in Museum B on Friday
$\therefore 50\% \Rightarrow 141$
$\therefore 100\% \Rightarrow 141 \times 2 = 282$ ***Ans: d***

4. Required difference = (60% of 350 + 35% of 400) – (30% of 190 + 40% of 280) = (210 + 140) – (57 + 112) = 181 ***Ans: e***

5. Required average
$= \frac{40\% \text{ of } 480 + 60\% \text{ of } 200 + 75\% \text{ of } 120}{3}$
$= \frac{192 + 120 + 90}{3} = \frac{402}{3} = 134$
Ans: a

6. $14x^2 - 7x + 36x - 18 = 0$
$(2x - 1)(7x + 18) = 0$
$x = \frac{1}{2}, \frac{-18}{7}$
$8y^2 + 32y - 7y - 28 = 0$
$(y + 4)(8y - 7) = 0$
$y = -4, \frac{7}{8}$
Hence relation cannot be established ***Ans: e***

7. $6x^2 + 30x - 7x - 35 = 0$
$(x + 5)(6x - 7) = 0$
$x = -5, \frac{7}{6}$
$7y^2 + 14y - 23y - 46 = 0$
$(y + 2)(7y - 23) = 0$
$y = -2, \frac{23}{7}$
Hence, relation cannot be established ***Ans: e***

8. I. $x^2 = 6889$
$\therefore x = \sqrt{6889} = \pm 83$
II. $y = \sqrt{7142 - 253} = \sqrt{6889} = 83$
Hence $x \le y$ ***Ans: b***

9. I. $6x - 11y = 132$ ——— (i)
II. $8x + 9y = 34$ ——— (ii)
Equation (i) × 4 – (ii) × 3 gives
$24x - 44y = 528$
$\underline{24x + 27y = 102}$
$-71y = 426$ $\therefore y = -6$
Putting the value of y in equation (i), we get $x = 11$
Hence, $x > y$. ***Ans: a***

10. I. $2x^2 - 4x - 3x + 6 = 0$
$(x - 2)(2x - 3) = 0$
$x = 2, \frac{3}{2}$
$7y^2 - 49y + 3y - 21 = 0$
$(y - 7)(7y + 3) = 0$
$y = 7, \frac{-3}{7}$
Hence, relation can't be established ***Ans: e***

11.

Country	2016	2011	Difference
Latin America & caribbean	11.50× 14 = 161	7.4× 8 = 59.2	101.8
Middle East & North Africa	11.50 × 8 = 92	7.4×10 =74	18
Europe	11.50 × 10 = 115	7.4 × 4 =29.6	85.4
Unspecified	11.50 × 23 =264.5	7.4 × 30 =222	42.5
South of Sahara	11.50 × 24 = 276	7.4 × 25 =185	91
South and Central Asia	11.50 × 15 = 172.5	7.4 × 13 96.2	76.3

Hence the maximum difference is Rs. 101.8 billion ***Ans: e***

12. Required difference
$= \frac{552}{24} \times 100 - \frac{192.4}{13} \times 100 = \text{Rs. } 820$
Ans: b

13. Required % =
$= \frac{(25 + 10) - (13 + 10)}{(25 + 10)} \times 100$
$= \frac{35 - 23}{35} \times 100 = 34.28\%$
Ans: d

14. The aids received by Unspecified region in 2011 = Rs. 253 billion
Required Ratio
$= \frac{\frac{253}{30} \times 8}{\frac{264.5}{23} \times 14} \Rightarrow \frac{67.47}{161}$
$\Rightarrow \frac{1686.75}{4025} \Rightarrow \frac{1687}{4025}$ ***Ans: a***

15. $\text{Req.}\% = \frac{30 - 25}{25} \times 100 = 20\%$
Ans: e

16. $8.6 \times 4.5 \times 30.2 = 1168.74$
Ans: a

17. $\frac{17}{9} \times 1638 \times \frac{19}{7} \times \frac{27}{13} = 17442$
Ans: d

18. 25897 – 2434 + 3246 – 2642 = 7456 + ? Or, ? = 24067 – 7456 = 16611 ***Ans: c***

19. 345 + ? = 2.3 + 2.6 + 475.2
? = 135.1 ***Ans: b***

20. $? = (7 + 8 + 2 + 4)\left(\frac{2}{3} + \frac{7}{9} + \frac{8}{9} + \frac{7}{12}\right)$
$= 21 + \left(\frac{24 + 28 + 32 + 21}{36}\right) = 23\frac{11}{12}$
Ans: c

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



కనుక్కోండి

కింద ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



మీకు తెలుసా?



జింకలు పుట్టిన అరగంటకే నడుస్తాయి



డైనోసార్లు భూమ్మీద 150 మిలియన్ సంవత్సరాలు బతికాయి

నాన్నా చెప్పవా?

ఎక్స్‌రే టెలిస్కోపులు దేనికోసం ఉపయోగిస్తారు


కాంతితాలూకు విభిన్న రూపాలలో కేవలం మన కంటికి కనిపించే కాంతి మాత్రమేగాక రేడియో తరంగాలు, సూక్ష్మతరంగాలు, పరారుణ కాంతి, అతినీలలోహిత కాంతి, ఎక్స్-కిరణాల కాంతి, గామా కిరణాల కాంతి ఉన్నాయి. విశ్వంలోని వివిధ ఖగోళ పదార్థాల ధర్మాలను, వాటి ఉష్ణోగ్రతలనుబట్టి వేర్వేరు రకాలకు చెందిన కాంతి వాటి నుంచి ఉద్గారమవుతుంది. ఉదాహరణకు సున్నా డిగ్రీ సెల్సియస్ కన్నా కొన్ని వందల డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రతతో ఉండే వస్తువుల నుంచి చాలా తక్కువ శక్తితో కూడిన రేడియో, ఇంకా



మైక్రోవేవ్ కాంతి కణాలు విడుదలవుతుంటాయి. సున్నా డిగ్రీ కన్నా ఎగువన కొన్ని వందల డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే వస్తువులనుంచి ఎక్కువగా పరారుణ కాంతి విడుదలవుతుంటుంది. లక్షలాది డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే ఖగోళ రాశుల నుంచి వెలువడే శక్తి ప్రధానంగా ఎక్స్-రే కిరణాల వంటి వాటి రూపంలో ఉంటుంది. ఉదాహరణకు నక్షత్ర మండలాల్లో చోటుచేసుకునే భారీ విస్ఫోటనాలు, తీవ్రంగా ఉండే అయస్కాంత క్షేత్రాలు, అతి శక్తివంతమైన గురుత్వాకర్షణ క్షేత్రాలు, న్యూట్రాన్ తారలు, కృష్ణ బిలాలు (బ్లాక్ హోల్స్) ఎక్స్-రే కిరణాల వంటి శక్తినే ఎక్కువగా విడుదల చేస్తుంటాయి. అయితే ఈ తరహా కాంతిని మనం మామూలు టెలిస్కోపులతో గ్రహించి, విశ్లేషించడానికి వీలు కాదు. మనకంటికి కనపించే కాంతి దర్పణాలపై పడినప్పుడు పరావర్తనం చెందితే, ఎక్స్-రే కిరణాలు మాత్రం అందులోంచి చొచ్చుకుని ముందుకు సాగిపోతాయి. అందుకని విశ్వంలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ఎక్స్ కిరణాలను సేకరించి, ఆయా ఖగోళ పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనేందుకు మామూలు టెలిస్కోపులకు బదులుగా ప్రత్యేకంగా రూపొందించే ఎక్స్-రే టెలిస్కోపులను ఉపయోగిస్తారు.

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


mango
onion
ladder
bamboo
peanut
lolipop
compost
apricot




e	u	t	u	n	a	e	p	l
e	e	f	e	z	i	t	r	o
t	j	p	s	j	u	o	e	l
s	r	o	t	s	g	c	d	i
o	k	n	s	j	w	i	d	p
p	a	i	z	o	e	r	a	o
m	w	o	b	f	s	p	l	p
o	e	n	o	g	n	a	m	v
c	c	b	a	m	b	o	o	o

నీడను గుర్తించండి

కింద ఇచ్చిన 5 నీడల్లో పైన ఉన్న డైనోసార్ అసలైన నీడ ఏదో గుర్తించండి



కింద ఇచ్చిన చేప బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి





కృష్ణా జిల్లాలో అంతర జిల్లాల హ్యాండ్‌బాల్ పోటీలు

ఏలూరులో ముగిసిన జిల్లా జట్టు ఎంపిక

ఏలూరు రూరల్ : కృష్ణాజిల్లా కొండూరులో అంతరజిల్లాల సబ్ జూనియర్ హ్యాండ్‌బాల్ పోటీలు సెప్టెంబర్ 2, 3 తేదీల్లో జరగనున్నాయని జిల్లా హాండ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి టి కొండలరావు చెప్పారు. ఆదివారం ఏలూరు ఇండోర్‌స్టేడియంలో ఆయన జిల్లా సబ్ జూనియర్ బాలుర హేండ్‌బాల్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారుల్లో ప్రతిభ చాటిన వారిని ఎంపిక చేశామన్నారు. జట్టు అంతరజిల్లా పోటీల్లో పాల్గొంటుందని వివరించారు.

జిల్లా జట్టు : డి.విక్రమ్, కె.ధనుష్, వీజే విక్రమ్, టి.కార్తీక్ (భారతీయ విద్యాభవన్, (తాడేపల్లిగూడెం), డి.ప్రశాంత్, ఎన్.వంశీ (ఏలూరు పోలీస్ స్కూల్), ఇ.దుర్గామహేష్, ఎం.బాలస్వామి (సిద్ధాపురం), జి.జయరాజు, బి.శివనాగవర్మ, (ఆకివీడు), ఏడీ సాయిప్రకాష్ (బుట్టాయిగూడెం), ఎం.ఆంజనేయులు (భీమవరం), జి.పవన్‌కుమార్, ఎన్.ఉదయ్‌కుమార్ (కామవరపుకోట), ఎస్కే వంశీ (ధర్మాజీగూడెం), వి.అయ్యప్ప (చిట్యాల) ఎంపికయ్యారు. వీరితో పాటు రాకేష్, ఎ.సుభాని, ఇ.యశ్వంత్ సాయి, బీఎస్వీ సతీష్‌ను స్టాండ్‌బైగా నిర్ణయించామని ఆయన చెప్పారు.

అండర్-21 వాలీబాల్ పోటీల్లో ప్రథమ స్థానం

నాగులుప్పలపాడు (ప్రకాశం) : ప్రకాశం జిల్లా ఉప్పుగుండూరు జెడ్పీ హైస్కూల్ ఆవరనలో ఆదివారం జరిగిన నాల్గో రాష్ట్ర స్థాయి చాంపియన్ షిప్ వాలీబాల్ ఫైనల్ పోటీల్లో అండర్–21 బాలుర విభాగంలో చిత్తూరు జట్టుతో పశ్చిమ గోదావరి జట్టు తలపడి ద్వితీయస్థానంలో నిలిచింది. అండర్–21 బాలికల విభాగంలో పశ్చిమ గోదావరి జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. అండర్–14 బాలుర, బాలికల విభాగాల్లో పశ్చిమ గోదావరి జట్టు మూడో స్థానంతో సరిపెట్టుకుంది.

నేడు మీ కోసం.. డయల్ యువర్ కలెక్టర్

ఏలూరు (మెట్రో) : జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ కలెక్టర్, మీ కోసం కార్యక్రమం యథావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి కె.హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7.30 గంటల నుంచి 8.30గంటల వరకూ 98662 63344 సెల్ నంబర్‌కు ఫోన్ చేసి డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్‌కు నేరుగా సమస్యలు తెలపాలని ఆమె కోరారు. అదే విధంగా 8.30 గంటలకు జిల్లా అధికారులతో కోఆర్డినేషన్ కమిటీ సమావేశం, అనంతరం 10.30 గంటలకు మీ కోసం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని డీఆర్వో చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని వారి సమస్యలు పరిష్కరించుకోవచ్చని డీఆర్వో హైమావతి వివరించారు.

క్రీడల ద్వారా మెరుగైన అవకాశాలు

- ఎంపీ గోకరాజు గంగరాజు
- సౌత్ జోన్ ఇంటర్ రాష్ట్ర స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభం



బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ గంగరాజు, నారాయణస్వామి

భీమవరం :

క్రీడల్లో ప్రతిభ కనబరిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని నరసాపురం ఎంపీ గోకరాజు గంగరాజు అన్నారు. భీమవరం పట్టణంలోని కాస్మోపాలిటన్ క్లబ్‌లో కాస్మోస్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోకరాజు గంగరాజు మెమోరియల్ 73వ సౌత్ జోన్ ఇంటర్ రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను ఆదివారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. నూతన ఆంధ్రప్రదేశ్‌లోని మంగళగిరి, విశాఖపట్నం నగరాల్లో క్రి కెట్ స్టేడియం ఏర్పాటుకు కృషి జరుగుతోందని గంగరాజు చెప్పారు. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు) మాట్లాడుతూ క్లబ్‌లంటే పేకాట కేంద్రాలు, కాలక్షేప సెంటర్లుగా అపోహలున్నాయని, భీమవరంలోని క్లబ్‌లు సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు క్రీడల నిర్వహణ ద్వారా అందరి ప్రశంసలు పొందుతున్నారన్నారు. ఏపీ బాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి సీహెచ్ రఘుకిరణ్ మాట్లాడుతూ నాలుగు రోజులు పాటు నిర్వహించే టోర్నమెంట్‌లో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, కేరళ, పాండిచ్చేరి, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన 144 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారన్నారు. సభానంతరం పోటీలను ఎంపీ గంగరాజు, నారాయణస్వామి ఒక జట్టుగా ఎమ్మెల్యే అంజిబాబు, రామం మరొక జట్టుగా ప్రారంభించారు. క్లబ్ అధ్యక్షుడు గోకరాజు రామరాజు, మాజీ మంత్రి యర్రా నారాయణస్వామి, క్లబ్ గౌరవాధ్యక్షుడు యు. కృష్ణప్రసాద్, కార్యదర్శి టి.కృష్ణబాబు, మునిసిపల్ వైస్‌చైర్మన్ ముదునూరి సూర్యనారాయణరాజు, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జైనుల చాతుర్మాస దీక్షలు

మార్వాడీల భారీ ఊరేగింపు


దీక్షధారులను ఊరేగింపుగా జైన దేవాలయానికి రథంపై తీసుకువెళుతున్న దృశ్యం

ఏలూరు(ఆర్‌ఆర్ పేట) : జైనులు పవిత్రంగా భావించే చాతుర్మాసం సందర్భంగా నగరంలోని పలువురు మార్వాడీ మహిళలు చేపట్టిన దీక్షలు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా మార్వాడీలు ఆదివారం నగరంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. నగరానికి విచ్చేసిన జైన గురువు తపస్వి, వితరాగ్ దర్మితాశ్రీజీ శిష్య బృందం నేతృత్వంలో దీక్షలు చేపట్టిన వారిలో 8 రోజులు దీక్ష చేసిన వారు 45 మంది ఉండగా, 43 రోజులు దీక్ష పూనిన వారు 18 మంది ఉన్నారు. దీక్షలు తీసుకున్న వారు శుక్రవారం విడివిడిగా ఎవరి గృహాల నుంచివారు ఊరేగింపుగా స్థానిక జైన దేవాలయం వద్దకు చేరుకుని దీక్షలు విరమించారు. దేశవ్యాప్తంగా ఉన్న వారి బంధువులు నగరానికి చేరుకున్నారు. గుర్రాల బొమ్మలతో అలంకరించిన రథాలపై దీక్షలు విరమించిన మార్వాడీలను ఘనంగా ఊరేగించారు. స్థానిక జైన దేవాలయం నుంచి ప్రారంభమైన ఊరేగింపు స్థానిక పెద్ద పోస్టాఫీసు, పెరుగు చెట్టు సెంటర్, భిశ్వనాథ్ భర్తియా కల్యాణ మండపం, పేరయ్య కోనేరు ప్రాంగణం, వైఎంహెచ్‌ఏ హాలు, మెయిన్ బజారు, గడియార స్తంభం సెంటర్ల మీదుగా తిరి గి జైన దేవాలయం వద్దకు చేరుకుంది. దారి పొడవునా మార్వాడీలు చేసిన కోలాట, నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఏలూరు జైన్ సంఘం అధ్యక్షుడు మూల్‌చంద్ జైన్, సభ్యులు పాల్గొన్నారు.


ఊరేగింపులో పాల్గొన్న మార్వాడీ బాలికలు, మహిళలు


జైన గురువులు తపస్వి వితరాగ్ ధర్మితాశ్రీజీ, ఆమె శిష్యులు


ర్యాలీ చేస్తున్న మార్వాడీ బాలలు, పెద్దలు

నిమజ్జనోత్సాహం

గణపతి నవరాత్రుల్లో భాగంగా ఆదివారం మూడో రోజు కావడంతో జిల్లాలోని పలు ప్రాంతాల్లో నిమజ్జనోత్సవాలు ఘనంగా జరిగాయి. దేవతామూర్తుల వేషధారణలు, మేళతాళాలు, కోయ డాన్సులు, బాణసంచా కాల్పులతో భారీ ఊరేగింపులు నిర్వహించి వినాయక ప్రతిమలను నిమజ్జనం చేశారు. చాగల్లు సహా వివిధ చోట్ల ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణలు చూపరులను అమితంగా ఆకట్టుకుంటున్నాయి.


వీరవాసరంలో వినాయక విగ్రహం ఊరేగింపు


జంగారెడ్డిగూడెం వద్ద ఎర్రకాలువ జలాశయంలో గణేశుడి నిమజ్జనం


నిడమర్రులో రథంపై లంబోదరుని ఊరేగింపు


ప్రత్తిపాడు ఏటీఎం సెంటర్ వద్ద గణనాథుడికి పూజలు


వడలిలో గణేష్ నిమజ్జనోత్సవంలో సంప్రదాయ గిరిజన నృత్యాలు


మహదేవపట్నంలో వినాయక నిమజ్జనోత్సవంలో కాళికాదేవి వేషధారణలో కళాకారులు


చాగల్లు, నెలటూరు వర్తక సంఘం వారు ఏర్పాటు చేసిన స్వాగత ద్వారం

గీత రచయితగా రాణిస్తున్న ఏలూరు కుర్రాడు


అర్జున్‌రెడ్డి చిత్ర హీరో విజయ్ దేవరకొండతో గోసాల రాంబాబు

ఏలూరు (సెంట్రల్) :

ఏలూరుకు చెందిన ఓ యువకుడు చిత్ర పరిశ్రమలో గీత రచయితగా రాణిస్తున్నాడు. ఇటీవల విడుదలైన అర్జున్‌రెడ్డి చిత్రంలో మూడు పాటలను రాశారు. కృష్ణా జిల్లా ముసునూరు మండలం వేల్పుచర్ల గ్రామంలో జన్మించిన గోసాల రాంబాబు చదువు రీత్యా ఏలూరులో స్థిరపడ్డాడు. స్థానిక సీఆర్ రెడ్డి కాలేజీలో ఇంజినీరింగ్ పూర్తి చేశారు. 2007లో తల్లిదండ్రులు, కొంతమంది మిత్రుల ప్రోత్సాహంతో చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టారు. చిన్న చిత్రాలకు గీత రచయితగా కెరీర్‌ను ప్రారంభించారు.

‘వియ్యాల వారి కయ్యాలు’తో ప్రారంభం

రాంబాబు ఉదయకిరణ్, శ్రీహరిలు నటించిన ‘ వియ్యాలవారి కయ్యాలు’తో గీత రచయితగా తన ప్రస్థానం ప్రారంభించారు. అనంతరం ‘ఉయ్యాల జంపాల’, బంది పోటు, నాని హీరోగా నటించిన మజ్ను, అనగనగా ఒక చిత్రం, నాటుకోడి, అప్పట్లో ఒకడుండేవాడు, భగభగ, జగపతిబాబు హీరోగా నటించిన పటేల్ సర్ వంటి చిత్రాలకు గీత రచయితగా వ్యవహరించారు. తాజాగా విడుదల ‘అర్జున్ రెడ్డి’ చిత్రంతో చిత్ర పరిశ్రమలో మంచి పేరు తెచ్చుకున్నారు. అర్జున్‌రెడ్డి చిత్రంలోని బ్రేకప్ సాంగ్ ‘ తెలిసేనే నా నువ్వు కాదని’, క్లైమాక్స్‌లో ‘ఊపిరి ఆగుతుందే’ అనే సాంగ్‌లతో ప్రేక్షకుల హృదయాలను దోచుకున్నారనే చెప్పాలి.

అర్జున్‌రెడ్డి చిత్రంతో మంచిపేరు



తల్లిదండ్రులు, కొంతమంది స్నేహితుల సహకారంతో పదేళ్ల క్రితం చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టాను. అర్జున్‌రెడ్డి చిత్రంతో చిత్ర పరిశ్రమలో మంచి పేరును తెచ్చుకున్నాను. చిత్ర పరిశ్రమల్లో ఏలూరును ఓ సెంటిమెంట్‌గా ఇక్కడ చిత్రాలు హిట్ టాక్ వస్తే తెలుగు రాష్ట్రాల్లోనూ విజయోత్సవం జరిగినట్టు భావిస్తారు. చిత్ర పరిశ్రమలో గీత రచయితగా వ్యవహరిస్తూ ఏలూరు యువకుడిగా ఎంతో గర్విస్తున్నాను. త్వరలో మరో ఐదు సినిమాలకు పాటలను అందిస్తున్నాను.

– గోసాల రాంబాబు, గీత రచయిత

క్రీడాకారుల కార్ఖానాగా దేవరపల్లి గుర్తింపు పొందుతోంది. వివిధ క్రీడల్లో ఇక్కడి క్రీడాకారులు జాతీయ, రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధిస్తూ తమ సత్తా చాటుతున్నారు. దాదాపు 300 మంది క్రీడాకారులు ఇక్కడ శిక్షణ పొంది రాణిస్తున్నారు. కొన్నాళ్లుగా రాష్ట్ర, జాతీయస్థాయిలో జరిగిన ఏ టోర్నీలో చూసినా దేవరపల్లి క్రీడాకారులే విజయకేతనం సాధించడం జిల్లాకు గర్వకారణం.

క్రీడాకారులకు c/o దేవరపల్లి

- క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులు
- జాతీయస్థాయిలో పతకాల వెల్లువ
- వివిధ క్రీడల్లో 300 మంది ప్రాతినిధ్యం
- విద్యార్థులను ప్రోత్సహిస్తున్న భూపతిరాజు విద్యాసంస్థ





దేవరపల్లి :

దేవరపల్లి క్రీడాకారులకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. రాష్ట్ర, జాతీయస్థాయిలో నిర్వహించే వివిధ క్రీడల పోటీల్లో స్థానిక విద్యార్థులు పోటీ పడి విజయ కేతనం ఎగురవేస్తున్నారు. దాదాపు 15 సంవత్సరాలుగా ఇక్కడి విద్యార్థులు రాణిస్తుండటం గమనార్హం. వ్యాయామ ఉపాధ్యాయుడు పేరం రవీంద్రనాథ్ క్రీడాకారులను బాగా ప్రోత్సహించి వారికి అత్యుత్తమ స్థాయిలో శిక్షణ అందించారు.

జాతీయస్థాయిలో సుమారు 300 మంది క్రీడాకారులను తయారు చేశారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, మహిళా క్రికెట్, సపక్‌తక్రా వంటి క్రీడల్లో విద్యార్థులు శిక్షణ పొంది అనేక విజయాలను కైవసం చేసుకున్నారు.

రాష్ట్ర జట్టులో క్రీడాకారులు

జాతీయక్రీడల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు దేవరపల్లి క్రీడాకారులు సారథ్యం వహించి విజయాలను కైవసం చేసుకున్నారు. దేవరపల్లిలోని భూపతిరాజు విద్యాసంస్థలోని బీహెచ్‌ఎస్సార్ వీఎల్ఎం డిగ్రీ, పీజీ కళాశాల, ఆనంద్ ఎడ్యుకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇటీవల బాగా రాణిస్తున్నారు. ఆ విద్యాసంస్థల యాజమాన్యం ప్రోత్సాహంతో విద్యార్థులు అనేక విజయాలను సాధిస్తున్నారు. ఈ విద్యాసంస్థలో ప్రస్తుతం దాదాపు 147 మంది క్రీడాకారులు ఉన్నారు. అండర్–16, 17, 19 విభాగాల్లో వివిధ క్రీడల్లో రాష్ట్ర, జాతీయ క్రీడల్లో పాల్గొని బంగారు, రజిత, కాంస్య పతకాలను సాధించారు. ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, మహిళా క్రికెట్, వాలీబాల్, సపక్‌తక్రా ఆటల్లో విద్యార్థులు పాల్గొంటున్నారు. 110 మంది రాష్ట్ర స్థాయి, 37 మంది జాతీయస్థాయి క్రీడాకారులు విద్యాసంస్థలో ఉన్నారు. ఈ ఏడాది విద్యాసంస్థ నుంచి 34 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ప్రతిరోజు ఉదయం 6 నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 3.30 నుంచి రాత్రి 7 గంటల వరకు క్రీడాకారులకు పీడీ ప్రసాద్ శిక్షణ ఇస్తున్నారు. గతేడాది 67 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి, 32 మంది విద్యార్థులు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని అనేక పతకాలను సాధించారు. విద్యాసంస్థ ఛైర్మన్ డి.సువర్ణరాజు సహకారంతో విద్యార్థులు విజయాలను సాధిస్తూ ముందుకు సాగుతున్నారు. 16 రకాల క్రీడల్లో 147 మంది విద్యార్థులు ప్రతిభ చూపుతున్నారు. జాతీయస్థాయిలో ఎనిమిది బంగారు, 12 వెండి పతకాలను సాధించారు.


దేవరపల్లి క్రీడా ప్రాంగణంలో మహిళా క్రికెట్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థినులు


దేవరపల్లిలో నిర్వహించిన యూనివర్సిటీ, జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో ఆడుతున్న విద్యార్థులు

చదువులోనూ టాపర్లే

క్రీడల్లోనే కాకుండా చదువులోనూ విద్యార్థులు టాపర్లుగా నిలుస్తున్నారు. టేబుల్ టెన్నిస్ క్రీడాకారుడు ఎం.చంటిబాబు టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అకాడమిలో కోచ్‌గా పనిచేస్తుండగా, శ్రీనివాస్ రైల్వే టీమ్‌లో కోచ్‌గా ఉద్యోగం సంపాదించారు. ఇక్కడి క్రీడాకారులంతా పేద కుటుంబాలకు చెందిన వారే. కూలీ కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ విజయాలు సాధిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. మారుమూల గ్రామాలకు చెందిన విద్యార్థులు జాతీయస్థాయి క్రీడాకారులుగా ఎంపికకావడం గర్వకారణంగా చెప్పవచ్చు.

రైల్వేలో ఉద్యోగం సాధిస్తా



రైల్వేశాఖలో ఉద్యోగం సంపాదించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాను. రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని విజయం సాధించాను. 2010 నుంచి హైస్కూల్ స్థాయిలో క్రీడల్లో రాణిస్తున్నాను.

– ఎం.హరికృష్ణ, టేబుల్ టెన్నిస్ జాతీయ క్రీడాకారుడు

ప్రభుత్వ సహకారం లేదు



సపక్‌తక్ర ఆటకు ప్రభుత్వ సహకారం లేదు. కనీసం ప్రయాణ ఖర్చులు కూడా ఇవ్వడం లేదు. మూడు రాష్ట్రస్థాయి, ఒక జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ప్రథమ, ద్వితీయస్థానాలు సాధించాను.

– కె.నాగశివ, సపక్‌తక్రా క్రీడాకారుడు

జాతీయస్థాయిలో విజయాలు



మహిళా క్రికెట్‌లో జాతీయస్థాయిలో విజయాలు సాధించాను. 12 రాష్ట్రస్థాయి పోటీలు, 3 జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటాను. రాష్ట్రస్థాయిలో తృతీయస్థానం సాధించాను.

– టి.భవాని, క్రికెట్ క్రీడాకారిణి

మినీ అకాడమీని ఏర్పాటు చేయాలి



గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడానికి ఎక్కువ మంది క్రీడాకారులు ఉన్న దేవరపల్లి భూపతిరాజు విద్యాసంస్థలో మినీ అకాడమీని ప్రభుత్వం ఏర్పాటు చేస్తే బాగుంటుంది. శాప్ ద్వారా ప్రైవేట్ విద్యాసంస్థలను గుర్తించి ప్రోత్సహిస్తే బాగుంటుంది. – కేవీడీవీ ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్, దేవరపల్లి

జాతీయ పోటీల్లో పాల్గొన్నా



సపక్‌తక్రాకు మెడిసిన్‌లో స్పోర్ట్స్ కోటా ఉండాలి. సపక్‌తక్రా ఆడాలంటే మంచి ఫిట్‌నెస్ ఉండాలి. మూడు రాష్ట్రస్థాయి, ఒక జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానం సాధించాను.

– ఎంవీవీఎన్ సాయి, సపక్‌తక్రా క్రీడాకారుడు

కూలి కుటుంబం నుంచి వచ్చాను



కూలీ కుటుంబం నుంచి వచ్చాను. తండ్రి లేకపోయినా నా తల్లి కూలీ చేసి ప్రోత్సహిస్తోంది. టేబుల్ టెన్నిస్‌లో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని అనేక పతకాలను సాధించాను. కళాశాలలో ప్రోత్సహిస్తున్నారు.

– ఆర్.అరుణ్, టేబుల్ టెన్నిస్ క్రీడాకారుడు

ఫుట్‌బాల్ పోటీల్లో విజయం



ఫుట్‌బాల్ పోటీల్లో విజయాలు సాధిస్తున్నారు. 11 రాష్ట్రస్థాయి, రెండు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని విజయాలు సాధించాను. రాష్ట్రస్థాయిలో మూడు ప్రథమస్థానాలు సాధించాను. కళాశాల సహకారం బాగుంది.

– జె.భూమిక, ఫుట్‌బాల్ క్రీడాకారిణి


భూపతిరాజు విద్యాసంస్థ విద్యార్థులు సాధించిన బహుమతులు

రాష్ట్ర జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించా



జాతీయస్థాయి మహిళా క్రికెట్ పోటీల్లో అనేక విజయాలను సాధించాను. 15 రాష్ట్రస్థాయి, మూడు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నా. ఆంధ్రప్రదేశ్ జట్టుకు కెప్టెన్‌గా సారథ్యం వహించాను. అనేక విజయాలు సాధించాం.

– ఈలపోలు తేజస్వి, క్రికెట్ క్రీడాకారిణి

రాష్ట్ర జట్టుకు గోల్‌కీపర్‌గా చేశా



ఫుట్‌బాల్‌లో హైస్కూల్ స్థాయి నుంచి రాణిస్తున్నాను. పది రాష్ట్రస్థాయి, మూడు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలు సాధించాను. రాష్ట్ర జట్టుకు గోల్ కీపర్‌గా పనిచేశాను.

– పి.పద్మజ, ఫుట్‌బాల్ క్రీడాకారిణి

క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నాం



మా కళాశాలలోని క్రీడాకారులకు ఫీజు రాయితీ ఇవ్వడం జరుగుతుంది. అత్యున్నతస్థాయిలో శిక్షణ అందిస్తూ ప్రోత్సహిస్తున్నాం. జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడలకు వెళ్లేందుకు అన్ని ఖర్చులను భరిస్తున్నాం. మరిన్ని పతకాలు సాధించేందుకు కృషి చేస్తాం.

– డి.సువర్ణరాజు, ఛైర్మన్, భూపతిరాజు విద్యాసంస్థలు, దేవరపల్లి


రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన దేవరపల్లి క్రీడాకారులు